జనరాజకీయం కోసం ... ₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 3 సంచిక - 11 పక్షపత్రిక జూన్1-15, 2012




## గుర్తుకే ఓటు వెయ్యండి

### లోక్‌సత్తా అభ్యర్థులు వీరే.....


ఎం. గట్టయ్య


విజయభాగ్యం


ఎ. రమేష్ రెడ్డి




వసంత కుమార్

## లోక్‌సత్తా పార్టీకి ఎందుకు ఓటు వేయాలి?

## తెలంగాణలో పార్టీల ఆధిపత్య పోరు











# కూకట్‌పల్లిలో జేపీ పాదయాత్ర దృశ్యాలు









జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జూన్1-15, 2012

సంపుటి - 3 సంచిక - 11

## లోపలి పేజీల్లో...

లోక్‌సత్తా పార్టీకే ఎందుకు ఓటు వేయాలి..5

ప్రజల తెలంగాణా కోసమే లోక్‌సత్తాకు ఓటు వెయ్యండి - జేపీ........................... 8

తెలంగాణాలో పార్టీల ఆధిపత్య పోరు....... 9

తెలంగాణపై కాంగ్రెస్, టీడీపీ దగాకోరు రాజకీయం బయటపడింది : జేపీ........... 11

తెలంగాణాపై లోక్‌సత్తా ఏం చెప్పిందంటే.. 12

జగన్ అరెస్ట్ ఒక సంకేతం మాత్రమే......... 13

లోక్‌సత్తా ప్రతిపాదనకు ఆమోదం .......... 15

హైదరాబాద్‌కు కృష్ణాజలాల్నే తెండి.......... 16

పార్టుల పేరుతో తీరం కబ్జాను ఆపండి...... 18

రగులుతున్న అగ్నిపర్వతం వ్యవసాయరంగం..... 21

ఈ పెట్టుబడులతో రైతులకే మేలు........... 24

రైతుల ఐక్య ఉద్యమాలే మార్గం............... 27

ప్రజోపయోగ ప్రాజెక్టులకే భూసేకరణ జరపాలి........ 29

లోక్‌సత్తా, సిపిఎం అభ్యర్థులకే ఓటు వెయ్యండి... 31

లోక్‌సత్తా పార్టీ కార్యక్రమాలు............... 32

### సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
డి.టి.పి : జ్యోతి తాటి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# రాజకీయాల రాచపుండు

## సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరుగుతున్న సస్పెన్స్ రాజకీయాల్లో ఒక మలుపు తిరిగింది. ఎట్టకేలకు జగన్ అరెస్టు జరిగింది. అరెస్టు జరగాల్సిందే. అవినీతిపరుల భరతం పట్టాల్సిందే అని కొందరంటే... అరెస్టు అన్యాయం ఇది జగన్‌ను వేధించడానికే అని మరికొందరు అంటున్నారు. ఈ రెండు వాదనల్లో పాక్షిక వాస్తవమే ఉంది. పార్టీల వాదనల్లో కూడా బలం లేదు. "గురువింద గింజ"... సామెతనే ఈ పార్టీలు మరోసారి గుర్తుచేస్తున్నాయి. అవినీతికి పరాకాష్టగా ఇవాళ జగన్ వ్యవహారం రాష్ట్ర రాజకీయ తెర మీదకి వచ్చింది. ఇప్పటిదాకా ప్రజల్ని మోసం చేసినా, మద్యం, డబ్బుతో ఓట్లు, సీట్లు కొన్న ఈ సాంప్రదాయ పార్టీలు నేడు జగన్ విషయంలో వేదాలు వల్లిస్తున్నాయి. ఇప్పటిదాకా అవినీతి విషయంలో తాము చేసిన పనినే జగన్ బహిరంగంగా చేస్తుంటే వృద్ధనారి.....అనే సామెతలాగా జగన్‌ని విమర్శిస్తున్నారు. ఇప్పటిదాకా తామేం చేసామో ఈ పార్టీలు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే అర్థం అవుతుంది. జగన్ ఈ రాజకీయాల్లో ఒక గీత దాటాడు. ఎట్లాగూ మాంసం తింటున్నామని బొమికలు మెళ్లో వేసుకున్నాడు. ఈ సా.రా. పార్టీల కంటే జగన్ ఈ విషయంలో ముందున్నారు. అందుకే ఇన్ని విమర్శలు, సమర్థనలు.

"నేతిబీరలో నెయ్యిలేనట్లే" రాజకీయాల్లో నైతిక విలువలు లేవనే ఒక వర్గం బయలుదేరింది. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ముఖ్యంగా చదువుకున్న మేధావి వర్గాల్లో ఈ జబ్బు బాగా ప్రబలింది. ఇక ఓట్లప్పుడు తాయిలాలు ఇచ్చి జనాకర్షక పథకాల్ని ప్రవేశపెట్టి పేదల, బలహీనవర్గాల ఓట్లను కొల్లగొట్టే రాజకీయం మరోవంక నడుస్తుంది. "అందుకే ఎవడు తక్కువ తిన్నాడు అందరూ ఒక్కటే" అని గాడిదను గుర్రాన్ని ప్రజలు ఒకే గాటన కడుతున్నారు. ఇది అవినీతిపరులకు వరం అయ్యింది. ఏం చేసినా ప్రజలు పట్టించుకోరని వారు విర్రవీగుతున్నారు.

ఓటు ద్వారా ప్రశాంతంగా అధికార మార్పిడి మనదేశంలో 60 ఏళ్లుగా జరుగుతూనే వుంది. కాని ఇటీవల మనదేశంలో ఒక కొత్త 'ట్రెండు' ప్రబలింది. సీటుకు సూటుకేసులు ఇచ్చి, ఓటరుకి డబ్బిచ్చి ఓట్లు కొన్నాక తమను ఏ రాజ్యాంగ శక్తి ఆపలేదని, ప్రశ్నించలేదని అహం ప్రబలింది. అట్లాంటి రాజకీయాలు ఆంధ్రప్రదేశ్‌తో సహా పక్కనే వున్న కర్నాటకలో కూడా కనపడుతున్నాయి. ఇది రాజకీయాలకి వచ్చిన రాచపుండులాంటిది. అసలు రాచపుండు మూలాలు తొలగించకుండా సమూలంగా రాజకీయాలను మార్చలేం. జగన్ అరెస్టును ఈ నేపథ్యంలో చూడాలి. కాని దురదృష్టవశాత్తు కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన వీటిని చూస్తున్నారు. ఫలానా కులంలో పుట్టినందుకు అవినీతిపరుడు నీతిపరుడు కాలేడు. అలాగే అవినీతికి మతం, ప్రాంతం లేదు.

అవినీతి రాజకీయాలను నిర్వచించాలంటే వీటన్నింటికి అతీతంగా ఒక పెద్ద 'కాన్వాస్'ను ఎన్నుకోవాలి. అవినీతికి వెనకా ముందు వున్న అసలైన కేన్సర్ మూలాలను వెతకాలి. అప్పుడు ఎక్కడ చికిత్స చేయాలో తెలుస్తుంది. ప్రజాసేవ చేయడానికి కోట్లు ఖర్చుపెట్టే ధన రాజకీయం అసలైన కేన్సర్. ఈ ధన రాజకీయాన్ని జన రాజకీయంగా మార్చినప్పడే రాజకీయ అవినీతి అంతమవుతుంది. అప్పడే ప్రజాధనం లూటీ చేసే నాయకులకు కాలం చెల్లుతుంది. ప్రజల ధనం ప్రజల కోసం ఖర్చు పెట్టే వ్యవస్థ వస్తుంది. దానికి ప్రజలే న్యాయనిర్ణేతలు. తమ ఓటు అనే ఆయుధంతో మాత్రమే ఈ ధన రాజకీయాన్ని జన రాజకీయం చేసే శక్తి ఆ జనానికే ఉంది. ◆




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

8-2-674బి/2/9, ప్లాట్ నం : 93
హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,
బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034

**ఫోన్ నంబర్లు :**
**040- 23311817, 23311819,**
**23311820, 23312829**
**ఫ్యాక్స్ : 040-23310612**

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311817**

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్ | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# లోక్‌సత్తా పార్టీకే ఎందుకు ఓటు వేయాలి?

**రాష్ట్రంలోని అసెంబ్లీ స్థానాలకు జూన్ 12, 2012న జరుగుతున్న ఉప ఎన్నికలలో లోక్‌సత్తా పార్టీ ఐదు స్థానాలలో పోటీచేస్తోంది. ఒంగోలు, ప్రత్తిపాడు, ఎమ్మిగనూరు, రాయదుర్గం, పరకాలలో లోక్‌సత్తా అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎటువంటి ప్రజాసంక్షేమం, కనీసస్థాయి ఎజెండా కూడా లేకుండా కేవలం కొందరి అధికార దాహం, రాజకీయ దురహంకారం వల్ల మండుటెండలలో జరుగుతున్న ఎన్నికలివి. ఈ పరిస్థితులలో ఉపఎన్నికలను ఒక మౌలికమార్పు కోసం ప్రజలు ఉపయోగించుకుంటేనే ఓటుకు సార్థకత చేకూరుతుంది. రాష్ట్రానికి, భవిష్యత్తు తరాలకు మేలుజరుగుతుంది. మౌలికమార్పు కోసం ఓటువేయటమంటే 'సీపీఎం మద్దతుతో పోటీచేస్తున్న లోక్‌సత్తా పార్టీ అభ్యర్థులకు ఓటు వేయటమే'. లోక్‌సత్తా పార్టీకే ఎందుకు ఓటువేయాలి? మీరే చూడండి...**

తెలుగునాట, ఆ మాటకొస్తే భరతఖండంలోని ప్రతి ఇంటా చిన్నికృష్ణుడి లీలలు, ఆటలు చిరపరిచితమే. వాటిని అద్భుతంగా వర్ణించిన శ్రీమద్భాగవతంలోకి ఒక్కసారి వెళ్తే లోక్‌సత్తా పార్టీకే ఎందుకు ఓటు వేయాలో స్పష్టంగా అర్థమవుతుంది.

భారతదేశంలో అత్యంత దుర్మార్గమైన పాలకులలో ఒకడిగా పేరుమోసిన రాజు మధురను పాలించిన కంసుడు. శ్రీకృష్ణుడి వల్ల తనకు ముప్పు తప్పదని తెలుసుకున్న కంసుడు తన రాజ్యంలో ఆ సమయంలో పుట్టిన పసిబిడ్డలందర్నీ చంపేయమని ఆజ్ఞాపిస్తాడు. అయినా ఆ కర్కోటక చక్రవర్తికి భయం తగ్గదు. మంత్రులందరినీ సమావేశ పరిచి ఏం చేద్దామని అడుగుతాడు. కంసుడి మామ జరాసంధుడి వద్ద ఎంతో అనుభవం గడించి వచ్చిన బాహుకుడనే ముసలిమంత్రి ఒక సలహా ఇస్తాడు. "కంస రాజా! ప్రజలు స్వతహాగా పిరికివాళ్లు. మీరు వారిని భయపెట్టి కొంతకాలం గుప్పెట్లో పెట్టుకోవచ్చు. కానీ మిమ్మల్ని అంతం చేసే వాడు ఎప్పుడోకప్పుడు, ఎవరోకరు వస్తారని వాళ్లు నమ్ముతూనే ఉంటారు. వారిలోని ధర్మాగ్రహం రగులుతూనే ఉంటుంది. జ్ఞానులు వాళ్లని చైతన్యవంతం చేస్తూనే ఉంటారు" అంటాడు. "అయితే నేను జ్ఞానులందర్నీ చంపిస్తా" అంటాడు కంసుడు. "అయినా కూడా ప్రకృతిసిద్ధమైన విజ్ఞత ప్రజలలోని ధర్మావేశాన్ని పరిరక్షిస్తుంటుంది. పరిస్థితులు ఏమాత్రం అనుకూలించినా అది తిరగబడుతుంది. కాబట్టి మీరు ఎంతమందిని చంపినా, ఎంత క్రూరంగా వ్యవహరించినా ప్రయోజనం ఉండదు'' అంటాడు బాహుకుడు. అయితే ఏంచేద్దామని కంసుడు ప్రశ్నిస్తాడు. "కంస రాజా, జాగ్రత్తగా వినండి. ఖజానాలోని డబ్బును ప్రజలకు తాయిలాలివ్వటానికి ఉపయోగించండి. ప్రజలకు అడ్డదారుల్లో సంపాదనని, విలాసాల్ని, మద్యాన్ని అలవాటు చేయండి. నీతి, ధర్మం, విలువలు అక్కర్లేదని చెప్పండి. అవినీతికి పాల్పడినవారిని ప్రోత్సహించండి. శీలం పెద్దవిషయం కాదని ప్రచారం చేయండి. కుటుంబాల్ని చీల్చండి. తల్లిదండ్రుల్ని, పెద్దల్ని ముసలివాళ్లుగా పిల్లలు ఛీత్కరించేలా చేయండి. ప్రజలు బలహీనతలకు లోనై నిరంతరం ప్రభుత్వం మీద, రాజు మీద ఆధారపడేవారుగా చేయండి. ఎప్పుడైతే అలా ప్రజలు పాలకుల మీదే ఆధారపడి మత్తులో మునిగితేలుతుంటారో అప్పుడు వాళ్లు ధర్మం, ప్రేమ, నిబద్ధత, విలువలు గురించి మాట్లాడే విజ్ఞుల్ని పరిహసిస్తారు. మీ చేతికి మట్టిఅంటకుండా ప్రజలే మంచివాళ్లను అవమానిస్తారు. అసమర్థులని అవహేళన చేస్తారు. ఆవుల కాపరి చెప్పినట్టు నడిచే ఆవుల్లా ప్రజలు మీరు చెప్పినట్టే వింటూ పడుంటారు. అప్పుడు ఎంతటి గొప్పవ్యక్తి వచ్చినా మీ ఆధిపత్యానికి ఢోకా ఉండదు" అని బాహుకుడు సలహా ఇస్తాడు.

ఆనాడు ద్వాపరయుగంలో కంసుడికి బాహుకుడు అందించిన దుర్మార్గపు రాచరిక రాజకీయమే ఈవేళ కలియుగంలో కూడా మనరాష్ట్రంలో కొనసాగుతోంది. ప్రభువులుగా ఉండాల్సిన ప్రజల్ని నిరంతరం చేయిజాచి అర్థించే బిచ్చగాళ్లుగా కొనసాగించే విధానాల్ని ఇప్పటివరకూ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు అమలు చేస్తూ వచ్చాయి. ప్రజలు మేలుకొని ప్రశ్నించకుండా వారికి చదువు, ఆరోగ్యం అందించకుండా, బెల్టుషాపుల్ని పెట్టి మరీ మద్యాన్ని ఏరులైపారిస్తూ వచ్చాయి. అధికారాన్ని హైదరాబాద్‌లోనే కేంద్రీకరించి యధేచ్ఛగా దోపిడీకి, భూకబ్జాలకు పాల్పడుతూ వచ్చాయి. ఆ రెండు పార్టీల తానులో గుడ్డగా, ఆ చెట్టు విషపుకొమ్మగా వచ్చిందే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఆ మూడుపార్టీల పేర్లు, జెండాలు వేరు తప్ప విధానాలు, నాయకులు మూడిటికి ఒకటే. రాజకీయాలు మారి మన జీవితాలు బాగుపడాలంటే కేవలం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఓడిపోతే సరిపోదు, వాటితోపాటు మూడోపార్టీగా అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కూడా చిత్తుగా ఓడించాలి. ప్రజల్ని మత్తులో ముంచకుండా, ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడటానికి మంచి విద్య, ఆరోగ్యం, ఉపాధి నైపుణ్యాలు అందించే విధానాలు, అవినీతిని నిర్మూలించే, అధికారాన్ని వికేంద్రీకరించి ప్రజల చేతికే అధికారం ఇచ్చే, రైతులకు మంచి రేటు ఇచ్చే, మద్యం మహమ్మారిని కట్టడి చేసే విధానాలు గల లోక్‌సత్తా పార్టీనే గెలిపించాలి. కొన్ని కుటుంబాల సొత్తుగా ఉన్న ఆ మూడు పార్టీల రాజకీయాన్ని చిత్తుగా ఓడించాలి. ఎటువంటి ప్రజాసేవ చేయకుండా

# ప్రార్థించే పెదవులకన్నా లోక్‌సత్తా పార్టీకి ఓటు వేసే చేతులే 'మార్పు'కు మిన్న

కోస్తా, తెలంగాణ, రాయలసీమ తేడా లేదు, ఈ మతం, ఆ మతం అని భేదం లేదు... రాష్ట్రవ్యాప్తంగా ప్రార్థనాస్థలాలలో భక్తుల తాకిడి ఇటీవల విపరీతంగా పెరిగిపోయింది. దేవుణ్ని నమ్మినానమ్మకపోయినా పెద్దసంఖ్యలో యువత కూడా దేవాలయాలకు వెళ్తున్నారు. స్థానిక ఆలయాలలో సైతం భక్తులు బారులు తీరుతున్నారు. అందుకే ఇటీవల రాష్ట్రంలోని దేవస్థానాల ఆదాయం గణనీయంగా పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37,000 దేవాలయాలు ఉంటే, వాటిలో రూ.25లక్షలకు మించి ఆదాయం వచ్చే ఆలయాలు 119 వరకూ ఉన్నట్టు అంచనా. ఈ లక్షల ఆదాయస్థాయి దేవాలయాల్లో ముందువరసలో వున్న తిరుమల, శ్రీశైలం, విజయవాడ ఇంద్రకీలాద్రి, సింహాచలం, శ్రీకాళహస్తి, అన్నవరం తదితర దేవస్థానాలకు ఈ ఏడాది కాసుల, కానుకల పంట పండింది. తిరుమలనే తీసుకుంటే, అంతకుముందు ఏడాదికంటే భారీగా 2011-12లో వార్షికాదాయం రూ.2,000కోట్లకు చేరుకుంది.

సాధారణంగా ఏదైనా పండగో, పవిత్రమైన రోజో మాత్రమే దేవాలయాలకు వెళ్తుండేవారు కూడా ఇప్పుడు ప్రతివారం క్రమం తప్పకుండా దేవాలయాలకు వెళ్లటం కనిపిస్తోంది. దేవుడిపైన కేవలం భక్తితోనో, కఠోర మతాచరణలో భాగంగానో ఈవేళ ప్రజలు పెద్దసంఖ్యలో ప్రార్థనాస్థలాలకు వెళ్లటం లేదని స్పష్టంగా అర్థమవుతోంది. జీవితంలో అన్నీ సవ్యంగా జరుగుతున్నా దైవాన్ని ఒక సత్యంగా భావించి కేవలం భక్తితో పూజించే వారైతే ఆయా దేవాలయాలకు ఒకేసారి ఇంతపెద్దఎత్తున భక్తుల తాకిడి పెరగదు కదా? రికార్డుస్థాయిలో కానుకలు పెరగవు కదా? కాస్త లోతుగా ఆలోచిస్తే... కేవలం సమస్యల నుంచి బైటపడటం కోసమే, మనశ్శాంతి కోసమే పెద్దసంఖ్యలో ప్రజలు ప్రార్థనాస్థలాలను సందర్శిస్తున్నారని అర్థమవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అలజడి, నిరాశానిస్పృహలు పెరిగిపోతున్నాయి. తాగునీరు నుంచి అన్నిటికీ జీవితంలో కటకటే. టీవీ సీరియళ్లు, ఐపీఎల్ క్రికెట్ ఇలా వినోదం కోసం దేంట్లో తలదూర్చినా కూడా అరకొర జీవితంలో మనశ్శాంతి కలగటం లేదు. అందుకే దైవాన్ని నమ్మినా నమ్మకపోయినా ఏదోకరకంగా సమస్యల నుంచి బైటపడి మనశ్శాంతి పొందితే చాలన్నట్టు వీళ్లంతా ఆలయాల ముందు క్యూలు కడుతున్నారు. మొక్కు నెరవేరుతుందని ఎవరైనా భరోసా ఇస్తే ఇతర మత ప్రార్థనాస్థలమైనా నిరభ్యంతరంగా వెళ్లి పూజలు చేసేస్తున్నారు.

దైవాన్ని దర్శించుకుని సంప్రదాయబద్ధంగా పూజిస్తే తాత్కాలికంగా ఉపశమనం కలగొచ్చుకానీ సమస్యలు పరిష్కారమవుతున్నాయా? అనే ప్రశ్నను ఇప్పటికైనా మనందరం కాస్త లోతుగా ఆలోచించుకుని వాస్తవ ధోరణితో వ్యవహరించాల్సి వుంది. ప్రపంచవ్యాప్తంగా మతాల మధ్య, మతాలకు-శాస్త్రానికి మధ్య ఎన్ని విభేదాలు వున్నా ఒక్క విషయంలో మాత్రం ముక్తకంఠంతో చెబుతాయి. "చేసిన పనికి ఫలితం రాకుండా ఏశక్తీ ఏమీ చేయలేదు. మంచి ఫలితం కావాలంటే మంచి పని చేయాలి. చెడ్డ పని చేస్తే చెడు ఫలితం అనుభవించకతప్పదు" అని శాస్త్రంతోపాటు అతి పురాతన కాలం నుంచి అన్ని మతాలూ ఘోషిస్తున్నాయి. దేవుడు, ఆత్మ ఉనికితో సంబంధంలేకుండా పాపపుణ్యాలు ఉన్నాయని బుద్ధుడు కూడా చెబుతాడు. కాబట్టి దైవాన్ని ప్రార్థిస్తే కేవలం మనశ్శాంతి వస్తుంది తప్ప మనం చేసిన పనుల ఫలితాల్ని ఆపటం మాత్రం సాధ్యం కాదన్నది సుస్పష్టంగా అర్థమవుతుంది. ఇప్పుడు చెప్పండి- మనకు మనశ్శాంతి లేకపోవటానికి, మనకు సమస్యలు రావటానికి మనం చేసిన పనులే కారణం కాదా?

తాగునీరు నుంచి మంచి చదువు, ఆరోగ్యం, ఉద్యోగం, నివాసం, జీవనభద్రత, భవిష్యత్తు ఇలా మన సమస్యలన్నిటికీ మూలకారణం సరైన పరిపాలనను అందించే రాజకీయ వ్యవస్థ లేకపోవటం. అదెక్కడ్నుంచి వచ్చిందీ అంటే- మనం ఓటును సక్రమంగా వినియోగించుకుని సరైన పార్టీని ఎన్నుకోకపోవటం వల్ల. అంటే మనం ఓటును కులం,మతం,ప్రాంతం,డబ్బు పేరుతో కాకుండా సక్రమంగా వేయకపోవటం వల్లే ఈవేళ ఆ కర్మఫలాన్ని ఈవేళ అనుభవిస్తున్నాం. ఆ ఫలితాన్ని అనుభవించకుండా దైవం కూడా ఏమీ చేయలేడు. మనం విషబీజాలు నాటి అమృతఫలాలు కావాలంటే ఎలా వస్తాయి? మంచి ఫలాలు కావాలంటే మంచి విత్తనాలు నాటాలి, మంచి పార్టీకే ఓటు వేయాలి. కాబట్టి మన సమస్యలన్నీ పరిష్కారమై హాయిగా, సంతోషంగా, మనశ్శాంతితో బతకాలంటే సరైన పార్టీకి ఓటు వేయటమొక్కటే మార్గం. అలాంటి పార్టీ గతంలో అంటే ఏదీ ఉండేది కాదు, గుడ్డిలో మెల్ల అన్నట్టు పది తలల రాక్షసుడి స్థానంలో తొమ్మిది తలల రాక్షసుడిని ఎన్నుకోవాల్సి వచ్చేది. కానీ ఈవేళ ఆ పరిస్థితి లేదు. పేదరికాన్ని, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి తలెత్తుకుని హాయిగా వారు జీవించేలా చేయగలిగే లోక్‌సత్తా పార్టీ అందుబాటులో ఉంది. అందుకే ప్రార్థించే పెదవులకన్నా లోక్‌సత్తాపార్టీకి ఓటువేసే చేతులే మార్పునకు మిన్న అని గుర్తించి లోక్‌సత్తాకే ఓటు వేద్దాం.

కేవలం ఒక కులంలో, కుటుంబంలో పుట్టినందుకే అధికారం జన్మహక్కన్నట్టు వ్యవహరిస్తూ రాష్ట్రప్రజల్ని అవమానిస్తున్న ఆ రాజకీయాన్ని చిత్తుగా ఓడించాలి. అప్పుడే కంస రాజకీయం నుంచి రాష్ట్రం విముక్తి చెందుతుంది.

**ఇదిగో ఇందుకోసమే లోక్‌సత్తా పార్టీకి ఓటు వేయాలి...**

- అవినీతి అంతానికి
- కూకట్‌పల్లిలో జరుగుతున్న అవినీతిరహిత అభివృద్ధి రాష్ట్రవ్యాప్తంగా జరగటానికి

- మద్యం మహమ్మారిని కట్టడి చేయటానికి
- రైతులకు మంచిరేటు రావటానికి
- హైదరాబాద్‌లో ఉన్న అధికారాన్ని జిల్లా, గ్రామస్థాయి జనం చేతిలోకి తీసుకెళ్లటానికి
- ఏ కుటుంబంలో పుట్టినా అందరికీ మంచి విద్యను ఉచితంగా అందించటానికి
- అందరికీ నాణ్యమైన వైద్యారోగ్యాన్ని ఉచితంగా అందించటానికి
- అందరికీ ఉపాధి నైపుణ్యాలు, తక్షణ ఉద్యోగావకాశాలు అందించటానికి
- వారసత్వం లేకుండా అందరికీ రాజకీయాలలో ప్రాతినిధ్యం కల్పించటానికి

... ఒక్క మాటలో చెప్పాలంటే పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించి, పుట్టుకతో వివక్ష లేకుండా అందరికీ ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో తలెత్తుకుని ఎదిగే అవకాశాలను సమానంగా కల్పించి ప్రజాస్వామ్యానికి అర్థం చెప్పే లోక్‌సత్తా పార్టీకే ఓటు వేయండి. లోక్‌సత్తా పార్టీ అంటే... మన అభివృద్ధి, మన బిడ్డలకు మంచి భవిష్యత్తు.

నిరాశానిస్పృహల్లో మునిగితేలుతున్నవారికి మంచి చెప్పినా వెంటనే నమ్మలేరు. గొర్రె కసాయివాడ్ని నమ్మినట్టే ఇంకా ఆ సాంప్రదాయ రాజకీయ (సా.రా) పార్టీలనే నమ్ముతుంటారు. లోక్‌సత్తా విధానాల్ని చూడండి, ఆ పార్టీ వెనకవున్న వ్యక్తుల జీవితాల్ని, చరిత్రల్ని, చేసిన కృషిని చూడండి. వీటిని చూశాకైనా లోక్‌సత్తాను నమ్మండి. అవినీతిపై పోరాటం విషయాన్నే తీసుకుంటే, ఎవరి అవినీతైనా ఒకటే అని అసలు అవినీతినే అంతం చేసే విధానాలతో లోక్‌సత్తా పార్టీ పోరాటం చేస్తోంది. ఒక్క నియోజకవర్గం కూకట్‌పల్లిలోనే గెలిచినా రాష్ట్రంలో మరే నియోజకవర్గంలో జరగనంత అభివృద్ధిని రూ.800కోట్లతో ఇప్పటిదాకా కూకట్‌పల్లిలో లోక్‌సత్తా చేసింది. ఎక్కడా అవినీతి, భూకబ్జాలు లేకుండా చేసింది. అసెంబ్లీలో ఒక్క గొంతే వున్నా వాన్‌పిక్, రైతులకు లాభసాటి ధర, జలవనరుల పంపిణీ, 14 (ఎఫ్) తొలగింపు వంటి అంశాలపై సాటిలేని పోరాటం చేసింది లోక్‌సత్తా. కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపా తదితర సాంప్రదాయ పార్టీలు రోజుకోమాట మారుస్తూ తెలంగాణ, సీమాంధ్ర ప్రజల మధ్య చిచ్చుపెడుతుంటే...మాట మార్చకుండా అన్ని ప్రాంతాల ప్రజల మధ్య సామరస్యంతో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నది లోక్‌సత్తాయే. ఈ కీలకాంశాలను చూస్తే చాలు మన జీవితాల్ని మెరుగుపరుచుకోవటానికి లోక్‌సత్తా పార్టీ కంటే మంచి రాజకీయ వేదిక ఉండదు అని స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే ఎటువంటి సందేహం, సంకోచం లేకుండా లోక్‌సత్తా పార్టీకే ఓటు వేయండి.

**ఇంకా అవసరమనుకుంటే ఎన్నికల సంస్కరణలు తెచ్చుకుందాం**

ఇక లోక్‌సత్తా పార్టీ బలమున్న పార్టీగా, హంగులు, ఆర్భాటాలతో కనపడితే ఓటువేస్తాం అని తరచూ చాలామంది చెబుతుంటారు. అది పసలేని, అవగాహన లేని వాదన. కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు బలమున్న పార్టీలు అనుకోవద్దు, అవినీతి సొమ్ముతో ఆ పార్టీలు చేస్తున్న ఆర్భాటాల్ని చూసి బెదిరిపోవద్దు, అవి గెలిచే అవకాశమున్న పార్టీలు కదా అనుకోవద్దు. మీరు ఓటువేస్తేనే ఆ పార్టీలకు బలం ఉంటుంది, అవి గెలవగలుగుతాయి. అసలు కీలకం మీ ఓటులోనే ఉంది. 'ఓటు' అనే ఆయుధం మీ చేతుల్లో ఉంది. పార్టీల, నాయకుల, వారి కుటుంబాల గెలుపుఓటముల గురించి ఆలోచించకుండా సరైన పార్టీకే ఓటువేయటం ఈ ఎన్నికల నుంచే మొదలు పెట్టండి. అందరూ సరైన పార్టీకే ఓటువేయటం మొదలుపెడితే ఒక్క ఎన్నికతోనే రాజకీయం మారిపోతుంది. మీలాగా మంచిరాజకీయానికి ఓటువేసే వారి ఓట్లకు గెలుపు రావటం లేదు అనుకుంటే అందరి ఓటుకు విలువ ఉండేలా ఎన్నికల సంస్కరణల్ని తెచ్చుకుందాం. అంతేతప్ప గెలవరు అనే భావంతో దోపిడీ రాజకీయానికి ఓటువేయటం ఎంతమాత్రం సరికాదు. అది మన వేళ్లతో మన కళ్లనే పొడుచుకోవటం అవుతుంది. అసలు ఇన్నేళ్లపాటు ఇంత ఘోరంగా కంసరాజకీయంతో మనల్ని దెబ్బతీసిన ఆ పార్టీలకు వేసే ఓటు వృధానా? లోక్‌సత్తాకు వేసే ఓటు వృధానా? ఒక్కసారి ఆలోచించండి. ఆ పార్టీలకు అంతుచిక్కనంత వైవిధ్యం, భిన్నత్వం ఉంది కాబట్టి, రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందుచూపుతో కొన్ని విధానాల్ని, నాయకత్వాన్ని అందించారు కాబట్టి రాష్ట్రం, దేశం ఈ మాత్రం నిలబడ్డాయి. లేకుంటే ఆ సా.రా పార్టీల రాజకీయం ధాటికి ఎప్పుడో మనం నాశనమైపోయే వాళ్లం. ఉన్న వనరుల్ని, అవకాశాల్ని ఇకనైనా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకుందాం.

కాబట్టి, గెల్చినాఓడినా మంచి రాజకీయానికే మీ ఓటు వేయాలి. ప్రతి ఓటుకూ గెలుపుతో సంబంధం ఉండాలి అనుకుంటే అందుకుతగ్గ దామాషా ఎన్నికల వ్యవస్థను తెచ్చుకుందాం. అంతేతప్ప గెలిచేవారు కాబట్టి చెడ్డవారికి కూడా ఓటు వేద్దాం అనుకోవటం అర్థరహితం. ఇక మీదట ఆ పాత ఆలోచనలని, భయాలని వదిలేయండి. మనసుకు నచ్చిన, మంచి పార్టీకే ఓటువేయటాన్నే విధానంగా మార్చుకుని ఇకనుంచి లోక్‌సత్తా పార్టీకే మన ఓటు వేయాలి. ఈ ఉప ఎన్నికల నుంచే అందుకు శ్రీకారం చుట్టాలి. ◆ రెడీ.. 'విజిల్' గుర్తు- బజ్

**ఫలితం ఏదైనా... ఓటు మాత్రం మంచి రాజకీయానికే,**

**- 21వ శతాబ్దపు భారతీయుడు**

# పెద్దల తెలంగాణ, గద్దల తెలంగాణ కాదు ప్రజల తెలంగాణకోసమే లోక్‌సత్తాకు ఓటు వేయండి: జేపీ

అధికారమే ధ్యేయంగా వుండే పెద్దల తెలంగాణ, దోపిడీయే లక్ష్యంగా ఉండే గద్దల తెలంగాణ కాదు ప్రజల తెలంగాణ రావాలి. అధికారాన్ని ప్రజల చేతికిచ్చి, అవినీతిని అంతం చేసి, వ్యవసాయాన్ని లాభసాటి చేసి, యువతకు ఉపాధినిచ్చే ప్రజల తెలంగాణ సాధించుకోవటం కోసం లోక్‌సత్తా పార్టీ అభ్యర్థికే ఓటు వేయండి అని పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. **జూన్ 12న జరగనున్న ఉప ఎన్నికలలో పరకాల అసెంబ్లీ స్థానం లోక్‌సత్తా పార్టీ అభ్యర్థిగా మహేశ్వరపు గట్టయ్య (43) పోటీచేస్తున్నట్టు జేపీ ప్రకటించారు.**

**హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మే 21, 2012న జరిగిన మీడియా సమావేశంలో పరకాల అభ్యర్థిని పరిచయం చేసిన అనంతరం జేపీ మాట్లాడుతూ...** తెలంగాణ పట్ల లోక్‌సత్తాకు స్పష్టమైన వైఖరి వుందని, అలాగే కేవలం నినాదాలతో కాలక్షేపం చేయకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం నిర్దిష్టంగా కృషి చేసిన పార్టీ లోక్‌సత్తాయేనని అన్నారు.

"రాష్ట్రపతి ఉత్తర్వు 1975 నుంచి 14 (ఎఫ్) క్లాజ్‌ను తొలగించేందుకు లోక్‌సత్తాయే చొరవ తీసుకుంది. హైదరాబాద్ ఫ్రీజోన్ కాదని, ఆరవజోన్‌లో భాగంగానే హైదరాబాద్‌లో పోలీసు శాఖ దిగువస్థాయి ఉద్యోగాల నియామకాలు చేయాలని వాదించి, అసెంబ్లీలో సంఖ్యాబలం లేకపోయినా అందర్నీ ఒప్పించి సభలో తీర్మానం చేయించింది లోక్‌సత్తా. 14 (ఎఫ్) తొలగించే వరకూ పోరాటాన్ని కొనసాగించి పార్టీ విజయం సాధించింది. రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయుల నియామకం, బదిలీలో 610 జీవో అమలును అన్నిపార్టీలూ వ్యతిరేకించినా లోక్‌సత్తా పార్టీ గట్టిగా పోరాడి జీవోను అమలుచేయించింది. తెలంగాణలో రైతుల పక్షాన పోరాడి మూతపడిన మార్కెట్‌యార్డులను సైతం తెరిపించింది లోక్‌సత్తా. మెదక్ జిల్లా సిద్దిపేటలో ఎంతో కాలంగా నిరుపయోగంగా వున్న రూ. 5కోట్లతో నిర్మించిన మార్కెట్‌యార్డును తెరిపించి అక్కడి రైతులు పెద్దపల్లివరకూ వెళ్లాల్సిన అవసరంలేకుండా చేసింది. కేవలం లోక్‌సత్తా పార్టీ, స్వతంత్ర రైతు సంఘాల పోరాటం వల్లే ధాన్యం రైతులకు రేటు రూ.750 నుంచి రూ.1050వరకూ పెరిగింది. అలాగే గోదావరి జలాలు ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్‌కు కాకుండా చుట్టుపక్కల వున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాలకు మాత్రమే కేటాయించాలని, హైదరాబాద్‌కు కృష్ణానది మూడో దశ పథకాన్ని తేవాలని అందర్నీ ఒప్పించింది లోక్‌సత్తా. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కృష్ణా మూడోదశ పథకాన్ని 2014లోపు పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన హామీని రాబట్టింది లోక్‌సత్తా. తెలంగాణలో అవినీతి నిర్మూలనకు, అధికార వికేంద్రీకరణకు, అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించేందుకు, రైతులకు లాభసాటి ధరలు అందించేందుకు లోక్‌సత్తా పార్టీ నిజాయతీ, హేతుబద్ధ విధానాలతో పోరాడుతోంది" అని జేపీ పేర్కొన్నారు.

**తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని ఒక ప్రజాస్వామ్య సమాజం విస్మరించలేదని, సమగ్రమైన చర్చ, సామరస్య పరిష్కారంలో భాగంగా వచ్చే తెలంగాణను లోక్‌సత్తా పార్టీ స్వాగతిస్తుందని జేపీ పునరుద్ఘాటించారు.**

**మండుటెండలో బలవంతంగా రాష్ట్రప్రజల నెత్తిన రుద్దిన ఎన్నికలివి**

రాష్ట్రంలో మండుటెండల్లో జరుగుతున్న ఉప ఎన్నికల్ని బలవంతంగా రాష్ట్రప్రజల మీద రుద్దారని, ఈ ఎన్నికలలో గొప్ప అంశంగానీ, గొప్ప విధానంగానీ, ప్రజల జీవితాలతో గానీ సంబంధంగానీ లేదని జేపీ ధ్వజమెత్తారు. కేవలం రాష్ట్రంలోని మూడు సాంప్రదాయ రాజకీయ (సా.రా) పార్టీల మధ్య కుమ్ములాటల మూలంగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, రాష్ట్రాన్ని ఇప్పటివరకూ పరిపాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పేరు, జెండాలలో తేడా ఉంది ఆ పార్టీల విధానాలు, వాటిలో వ్యక్తులు ఒకటేనని, ఈవేళ రాష్ట్రంలో పుట్టిన మూడో పార్టీ (వైకాపా) కూడా ఆ అపవిత్ర కుళ్లు రాజకీయం నుంచి వచ్చిన ఒక విషపు శాఖ మాత్రమేనని జేపీ స్పష్టం చేశారు. అవినీతి అంతం కావాలన్నా, మద్యం అదుపు కావాలన్నా, నాణ్యమైన విద్య, ఆరోగ్యంతో ప్రతిబిడ్డకూ ఎదిగే అవకాశం రావాలన్నా, వ్యవసాయం లాభసాటి కావాలన్నా లోక్‌సత్తా పార్టీ విధానాలు తప్ప మార్గం లేదని, ప్రజలు విజ్ఞతతో ఓటుహక్కును వినియోగించుకుని ఈ మినీ జనరల్ ఎలక్షన్‌లని ఒక మౌలికమార్పునకు అవకాశంగా వినియోగించుకోవాలని రాష్ట్రప్రజలకు జేపీ విజ్ఞప్తి చేశారు. ◆

### తెలంగాణా రైతాంగపోరాట అమరవీరుల స్థూపం సాక్షిగా పరకాలలో....

# తెలంగాణాలో పార్టీల ఆధిపత్య పోరు

- బండారు రామ్మోహన్‌రావు

ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్ ఉప ఎన్నికలలో బిజెపి గెలిచిన తరువాత తెలంగాణలో రాజకీయ సమీకరణల్లో మార్పు వచ్చింది. అంతలోనే పరకాల ఉప ఎన్నిక తరుముకొచ్చింది. పరకాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్, తెదేపా, టీఆర్ఎస్, బిజెపి, వైకాపాతో సహా అందరూ జై తెలంగాణ అంటున్నారు. ఒక్క పార్టీ కూడా నై తెలంగాణ అనడం లేదు. గిత్తల పోరాటంలో లేగదూడలాగా లోక్‌సత్తా ఈ ఎన్నికల్లో ప్రజల తెలంగాణ గురించి మాట్లాడుతుంది. సముద్రపు హోరులో వాస్తవాలు ఎలా వినరావో అలాగే తెలంగాణ గురించి లోక్‌సత్తా చెబుతున్న వాస్తవాలు వినరావడం లేదు.




తెలంగాణ తెచ్చేది మేమే ఇచ్చేది మేమే లేకపోతే చచ్చేది మేమే అంటున్న కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారంలో హోరెత్తిస్తుంది. స్వయంగా ముఖ్యమంత్రి, పీసిసి అధ్యక్షుడు పరకాలలో బహిరంగ సభలో మాట్లాడారు. ఇక టీడిపి సమైక్యవాదాన్ని వీడి జై తెలంగాణ అంటున్నది మేమే అంటున్నారు. వైకాపా అభ్యర్ధి తాజా మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ తెలంగాణ కోసమే తను రాజీనామా చేసానంటుంది. ఇక తెలంగాణ వాదాన్ని తమ స్వంత జాగీరుగా భావించే టీఆర్ఎస్ ఎవరడ్డం వచ్చినా  పరకాలలో మేమే గెలుస్తాం అంటుంది. జాతీయ పార్టీగా మూడు రాష్ట్రాలు ఇచ్చినా తాము తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఇస్తామని ఆ అవకాశం తమకే ఉందని బిజెపి అంటుంది. ఎవరి మధ్య పోటీ అన్నది ఆసక్తికరంగా మారింది. మూడోస్థానం మీదంటే మీదని కాంగ్రెస్, తెదేపా వాదులాడుకుంటున్నాయి. తెలంగాణ వాదానికి మేమే హక్కుదార్లమని టీఆర్ఎస్ వాదిస్తుంటే మరోవంక బిజెపి అసలైన తెలంగాణవాదులం మేమే అంటుంది.

తెలంగాణ వాదాన్ని పై అయిదు పార్టీలు స్వంతం చేసుకోడానికి పరకాలలో పోటీ పడుతున్నాయి. ఆ ఒక్కసీటు గెలిస్తే అమాంతంగా తెలంగాణ మీ ముంగిట వాలుతుందని అన్ని పార్టీల నాయకులు జనాన్ని మభ్యపెడుతున్నారు. ఈ ఫలితం మీదే తెలంగాణ భవిష్యత్తు ఆధారపడిందని ఊదరగొడుతున్నారు. నిజమైన తెలంగాణా వాదులు ఎవరనే ప్రశ్నకు తామేనని తొడగొట్టి మరీ చెబుతున్నారు. ఎదుటిపార్టీలని తెలంగాణ ద్రోహులుగా వర్ణించడానికి నానా తంటాలు పడుతున్నారు. పార్టీపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా విమర్శల బాణల్ని సంధించు కుంటున్నారు. పార్టీల తెలంగాణ





ఆధిపత్యపోరు పరకాలలో మొద లైంది. పరకాల ఓటర్ల తోపాటు తెలంగాణ, రాష్ట్ర ప్రజలందరూ దీన్ని గమనిస్తున్నారు. కాకుల్లో కోకిలలాగా పెద్దల తెలంగాణ, గద్దల తెలంగాణ కాదు ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించే తెలంగాణ రావాలని లోక్‌సత్తా కోరుతుంది. ఇప్పటి వరకు తెలంగాణ విషయంలో లోక్‌సత్తా పార్టీ ఎప్పుడూ నిజమే చెప్పింది. ఆధిపత్య పోరుకోసం అవాకులు, చెవాకులు పేలలేదు.

2009 డిశంబరు 9న భారత హోంశాఖ మంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు గురించి ప్రకటన చేసిన తర్వాత కాంగ్రెస్‌తో సహా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం 'యూటర్న్' తీసుకుని తెలంగాణకు ద్రోహం చేశారు. ఈ విషయంలో లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణ్ డిశంబరు 18న ప్రధాన మంత్రిని కలిసిన సందర్భంగా ఒక ప్రకటన చేసారు. చిదంబరం తమిళనాడువాడని, హోంశాఖ కార్యదర్శి పిళ్ళై కేరళవాడని పదవుల్లో ఉన్నవారికి ప్రాంతాలను అంటగట్టిన సమైక్యవాదులకి బుద్ధిచెప్పేలా ఆ ప్రకటన ఉంది. భారత ప్రభుత్వ తరఫున డిశంబరు 9 ప్రకటన వచ్చిందే తప్ప అది ఆయా వ్యక్తుల ఇష్టాఇష్టాలను బట్టి కాదని జెపి తేల్చి చెప్పారు. ఒకసారి ప్రభుత్వం చేసిన ప్రకటనకి కట్టుబడే ఉండాలని, వెనక్కిపోరాదని అన్నారు. దాన్ని అతిక్రమిస్తే మనదేశంలోనే కాక ప్రపంచంలో మన భారత ప్రభుత్వ ప్రతిష్ట దిగజారుతుందని, డిశంబరు 9 ప్రకటనకే కట్టుబడి ఉండాలని భారతప్రభుత్వాన్ని జేపీ కోరారు.

పాతికేళ్ళకు పైగా రాష్ట్రంలో రావణకాష్టంలా రగులుతున్న 610 జీవో విషయంలో తెలంగాణ ఆకాంక్షల్ని గౌరవించాలని ఆ జీవోను తక్షణం అమలు చేయాలని అలాగే రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని 14 ఎఫ్ నిబంధన రద్దు చేయాలని లోక్‌సత్తా పార్టీ కోరింది. అసెంబ్లీలో సంఖ్యాబలం లేకున్నా జేపీ ఒకే ఒక్కడుగా నిలచి 14 ఎఫ్ నిబంధన రద్దుకు తీర్మానం చేయించగలిగారు. అలాగే తెలంగాణలోని ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించింది లోక్‌సత్తా పార్టీ మాత్రమే.

ఈ ఆధిపత్యపోరులో తెలంగాణ పేరును చెట్టు పేరు చెప్పి వాడుకుంటుంది ఎవరో నిజమైన తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కోరే మిత్రులు ఎవరో తేల్చుకోవల్సిన సమయం ఆసన్నమైంది. లేకుంటే రాజకీయ పార్టీల ఆధిపత్యపోరులో ప్రజలే సమిధలవుతారు. ◆

# తెలంగాణపై కాంగ్రెస్, టీడీపీ దగాకోరు రాజకీయం బయటపడింది : జేపీ

**తెలంగాణపై లోక్‌సత్తా డిశంబర్10న ఏం చెప్పిందంటే....**

***2009 డిశంబర్ 9న భారత ప్రభుత్వం తరపున హోం మంత్రి చిదంబరం ఒక తెలంగాణపై ప్రకటన చేసారు. ప్రకటన చేసిన వెంటనే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు కాంగ్రెస్, తేదేపా లు తాము డిశంబర్ 7న అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య నిర్వహించిన అఖిలపక్షంలో చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా మాట మార్చాయి. తెలుగుదేశం పార్టీ ఏకంగా 'యూటర్న్' తీసుకుంది. ఈ విషయంలో డిశంబర్ 10న లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణ్ మీడియాకు ఇచ్చిన ప్రకటనలో ఒక భాగం......***



తెలంగాణ విషయంలో డిశంబర్ 7 తీర్మానానికి కట్టుబడి ఉన్నామని నిన్నటివరకూ ప్రజలకు నమ్మబలికిన కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలలో శాసనసభ్యులు, ఇతర నేతలు ప్రత్యేక తెలంగాణపై స్పష్టమైన హామీ వచ్చిన కొన్ని గంటలలోనే రాజీనామాలు చేయటం ప్రారంభించటం ఆ రెండు పార్టీలూ ప్రజల్ని ఎంత మోసం చేశాయో నగ్నంగా బట్టబయలు చేసిందని డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

ఎన్నికల్లో గెలవటానికి అప్పటికి తాత్కాలిక హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసి, దాన్ని నిజంగా అమలు చేయాల్సి వచ్చేసరికి ఆ రెండు పార్టీలూ తప్పించుకోచూస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం హామీకి నిరసనగా కాంగ్రెస్, టీడీపీల్లో వరుస రాజీనామాలపై పార్టీ ప్రధాన కార్యాలయంలో తనను కలిసిన మీడియాతో జయప్రకాష్ నారాయణ్ మాట్లాడారు.

తెలంగాణపై కేవలం 24గంటల వ్యవధిలో ముఖ్యమంత్రి రోశయ్య, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మాటమార్చిన వైనం రాష్ట్రంలో ప్రధాన సంప్రదాయపార్టీల పచ్చిదగాకోరు రాజకీయానికి అద్దంపడుతోందని జేపీ ధ్వజమెత్తారు. "తెలంగాణ రావాలంటే అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందాలిగదా అని రోశయ్య అంటున్నారు... తూచ్, విస్తృత ఏకాభిప్రాయ సాధన లేకుండా తీర్మానం ముందుకు రాదు అనుకున్నాను అని చంద్రబాబు నాయుడు తప్పించుకోచూస్తున్నారు. పేకాటలో బ్లఫ్ ఆటలాగా ప్రజల్ని అమాయకుల్ని చేసి నిస్సిగ్గుగా మోసం చేసే ధోరణి ఇది" అని స్పష్టంచేశారు.

**తెలంగాణకు మద్దతునిస్తున్నట్టు ప్రజల్ని ఇన్నాళ్లూ మోసం చేసిన పార్టీలు అనూహ్యంగా ఆ ప్రతిపాదన ఆమోదం పొందగానే దిక్కుతోచక తప్పించుకునే మార్గాలు వెతుకుతున్నాయన్నారు.** ఎన్నో కోట్లు ఖర్చు చేసి ఎన్నికల్లో నెగ్గినవారు సైతం మాసిన బట్టలు విడవటం కంటే వేగంగా పదవులకు రాజీనామాలు చేస్తున్నారంటే, ఆ నిర్ణయం పట్ల వారి అంతరాత్మల్లో ఎంత వ్యతిరేకత ఉందో, ప్రజల నుంచి ఎంత ఒత్తిడి ఉందో అర్థమవుతుందన్నారు. "మీరంతా చెప్పారు కాబట్టే తెలంగాణ ఇస్తున్నామన్నట్టు అధిష్టానం వ్యవహరించింది. తమ పార్టీలు మోసపూరితంగా వ్యవహరించాయి కాబట్టే రాజీనామా చేస్తున్నామని శాసనసభ్యులు స్పష్టంచేస్తున్నారు. ఈ మొత్తం ప్రజల్ని మోసం చేసేందుకు ఆడుతున్న వికృత రాజకీయ క్రీడను కళ్లకు కడుతోంది" అన్నారు.

"ప్రస్తుతం బంతి శాసనసభ కోర్టులో ఉంది. ప్రతిపాదిత తెలంగాణ తీర్మానంపై పార్టీలకు బందీలుగా వ్యవహరిస్తారో, రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం తమ బంధనాల్ని తెంచుకుని అంతరాత్మ ప్రబోధంతో వ్యవహరిస్తారో శాసనసభ్యులు తేల్చుకోవాలి. శాసనసభ తనకు తాను స్వతంత్రంగా వ్యవహరించి నిర్ణయం తీసుకోవచ్చు" అని జేపీ అన్నారు. ◆

# ఆంధ్రప్రదేశ్‌లో సంక్షోభాన్ని పరిష్కరించేందుకే జయప్రకాష్ నారాయణ్ 'మిషన్ న్యూఢిల్లీ'

తెలంగాణపై లోక్‌సత్తా
డిశంబర్ 18న
ఏం చెప్పిందంటే.....

***డిశంబర్9న తెలంగాణపై వచ్చిన ప్రకటన తర్వాత డా॥ జయప్రకాష్ నారాయణ్ ఢిల్లీకి వెళ్ళి, అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులను కలిసారు. ఆ సందర్భంగా తెలంగాణ విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆ సందర్భంగా లోక్‌సత్తా డిశంబర్ 18న విడుదల చేసిన ప్రకటనలోని భాగం...***

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న విద్వేషపూరిత వాతావరణాన్ని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరటంతోపాటు, అందరికీ ఆమోదయోగ్యంగా రాజ్యాంగ బద్ధంగానే ప్రస్తుత సంక్షోభంపై నిర్ణయం తీసుకోవాలనే లోక్‌సత్తా విధానంలో భాగంగా చెబుతున్న పరిష్కారాలను వివరించేందుకు" తమ పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ గత మూడురోజులుగా 'మిషన్ న్యూఢిల్లీ' నిర్వహిస్తున్నారని లోక్‌సత్తా నేతలు తెలిపారు.

ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్, యూపీయే ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, బీజేపీ అగ్రనేత ఎల్‌కే అద్వానీ తదితర కీలక జాతీయ నేతల్ని జేపీ కలిసి చేస్తున్న విజ్ఞప్తికి అందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని లోక్‌సత్తా నేతలు చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ సూచనల మేరకే జేపీ బీజేపీ నేత అద్వానీని కలిశారని ఓ వర్గం మీడియాలో వచ్చిన వార్తల్ని వారు ఖండించారు. సోనియాగాంధీతో కలవటానికి చాలాముందుగానే అద్వానీతో జేపీ అపాయింట్‌మెంట్ ఖరారైందని, షెడ్యూల్ ప్రకారమే ఆయన అద్వానీని కలిసి లోక్‌సత్తా పరిష్కారాల్ని వివరించారని శ్రీనివాసరావు, బాబ్జీ, గీతామూర్తి ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

రాష్ట్రంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో ఉవ్వెత్తున లేచిన విద్వేషాల్ని చల్లార్చటం తక్షణ కర్తవ్యమని జేపీ జాతీయనేతలకు స్పష్టంచేశారని లోక్‌సత్తా నేతలు తెలిపారు. **ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద రాజకీయ పార్టీలన్నీ తెలంగాణకు మద్దతిస్తున్నామని గట్టిగా చెప్పటంవల్ల, రాష్ట్రంలో అప్పుడున్న పరిస్థితులను దృష్ట్యా డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు కేంద్రప్రభుత్వం విధానపరమైన ప్రకటన చేసిందన్నారు. "భారత ప్రభుత్వం చేసిన విధాన ప్రకటనను ఆషామాషీగా తీసుకోలేం. ఇష్టమొచ్చినట్టు ఉల్లంఘించలేం. భారతదేశ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం యొక్క విశ్వసనీయత ఎంతో కీలకం. రాజకీయ అవసరాల కోసం దాన్ని తోసిపుచ్చలేం.** అదేసమయంలో, భారతదేశం సమాఖ్య, ప్రజాస్వామిక రిపబ్లిక్ కూడా. ప్రజల ఆకాంక్షలను, భయాందోళనలను పట్టించుకోకుండా తన సొంత నిర్ణయాన్ని ఓ పెద్దరాష్ట్రం మీద రుద్దలేదు. రాష్ట్రంలోని ఓ ప్రాంతం విడిపోవాలనుకుంటే, మరోప్రాంతం కలిసిఉండాలని కోరుకుంటున్న విచిత్ర పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొంది. ఇద్దరి డిమాండ్లనూ ఒకేసారి పరిష్కరించటం సాధ్యంకాదు. భారత ప్రభుత్వం ఎంతో విజ్ఞతతో, విశ్వసనీయతతో, ముందుచూపుతో వ్యవహరించాల్సి ఉంది. ఏమాత్రం ఏకపక్షంగా వ్యవహరించకూడదు. రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తీకరించేందుకు పూర్తి అవకాశాన్ని కల్పించాలి. రెండుపక్షాలూ ఇచ్చిపుచ్చుకునే ధోరణితో, అన్ని ప్రాంతాల ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చేలా, ఆందోళనల్ని పరిష్కరించేలా సంతృప్తికర పరిష్కారాన్ని సాధించాలి. తొందరపాటు, తాత్కాలిక ధోరణితో సమస్యను దాటవేసే ప్రయత్నం జరగకూడదు. ప్రజాస్వామ్యంలో విజేతలు, పరాజితులు ఉండరు. అందరూ గెలిచే 'విన్-విన్' పరిస్థితి ఉండాలి... వీటన్నిటినీ జేపీ కీలక నేతలకు వివరిస్తున్నారు. ఆ దిశగా కేంద్రం వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాం" అని లోక్‌సత్తా నేతలు అన్నారు.

**తెలంగాణ సమస్యపై శాశ్వత పరిష్కారం దీర్ఘకాలంలో పెండింగ్‌లో ఉండటం అనేక అనర్థాలకు దారితీసిందని, ప్రభుత్వం ఇక ఏమాత్రం అలసత్వాన్ని ప్రదర్శించకూడదన్నారు. ప్రణబ్ ముఖర్జీ కమిటీ వేసి ఆరేళ్లయినా సాధించింది దాదాపు శూన్యమని, రాష్ట్రంలో రోశయ్య ఆధ్వర్యంలోని కమిటీ అసలు పనే ప్రారంభించలేదని వారు దుయ్యబట్టారు.** ◆

# ఆంధ్రప్రదేశ్‌లో కుళ్లిన రాజకీయాలకు జగన్ అరెస్టు ఒక సంకేతం మాత్రమే: జేపీ

వైకాపా అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు వైఎస్ జగన్మోహన రెడ్డి అరెస్టు ఆంధ్రప్రదేశ్‌లో కుళ్లిన రాజకీయాలకు, ఒక దీర్ఘకాలిక సంక్షోభానికి కేవలం సంకేతం మాత్రమేనని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

సోమవారం ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో జేపీ మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డిని సీబీఐ అరెస్టు చేయటం పట్ల హర్షాతిరేకాన్ని వ్యక్తం చేయటం, సీబీఐ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలకు దిగటం రెండూ కూడా అవాంఛనీయ స్పందనలని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని అన్ని సాంప్రదాయ రాజకీయ (సా.రా) పార్టీలూ అధికారాన్ని అక్రమార్జనకు మార్గంగా దుర్వినియోగం చేశాయని, అవినీతిలో మునిగిపోయాయని, రాజకీయాల్ని వ్యాపారంగా మార్చాయని అన్నారు. అందుకే యావత్ భారతదేశంలోనే అవినీతికి కేంద్రబిందువుగా ఆంధ్రప్రదేశ్ మారిందని లోక్‌సత్తా ఎప్పటినుంచో స్పష్టంగా చెబుతూ వస్తోందన్నారు.

ఆ దోపిడీ పార్టీల నుంచి వచ్చిన కొమ్మే వైకాపా అని, అటువంటి నేపథ్యంలో కేవలం జగన్మోహన్ రెడ్డి మాత్రమే అవినీతిపరుడన్నట్టు వేలెత్తి చూపటం ప్రజల్ని వంచించటమేనని జేపీ అన్నారు. ఒంగోలు అసెంబ్లీ స్థానానికి ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికలో మూడు సా.రా పార్టీలు ఒకొక్కటి తక్కువలో తక్కువగా రూ.20 కోట్లు ఖర్చు చేస్తున్నాయన్నారు. ఎన్నికైన ఎమ్మెల్యేకు అలవెన్సులు మినహాయించి నెలకు కేవలం రూ.5,000 జీతం వస్తున్నప్పుడు ఒక్క అసెంబ్లీ సీటు కోసం ఆ పార్టీలు అన్ని కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నాయో ఎందుకు ఆలోచించలేకపోతున్నామని జేపీ ప్రశ్నించారు.

జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డంపెట్టుకుని కొందరికి అనుచిత లబ్ధి చేకూర్చినందుకు తన కంపెనీలలో చెక్కుల ద్వారా పెట్టుబడి పొంది 'వైట్‌మనీ అవినీతి'కి పాల్పడినందు వల్లే ఈవేళ ఆయన మీద అందరి దృష్టి పడిందని జేపీ అన్నారు. మాంసం తినటంతోపాటు బమికల్ని కూడా మెడలో వేసుకోవటం వల్ల ఆయన అవినీతి చర్చనీయాంశమైందన్నారు.

భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలూ ఓటుకు, చట్టానికి మధ్య వున్న స్పష్టమైన తేడాని విస్మరించాయని జేపీ అన్నారు. ఎన్నికలలో విజయం సాధించినంత మాత్రాన చట్టానికి అతీతమని భావించటం తగదని, చట్టబద్ధ పాలన లేకుండా ప్రజాస్వామ్యానికి అర్థముండదని అన్నారు. ఒక పక్కన ఓటు, మరో పక్కన చట్టం దేని పని అది చేస్తేనే ప్రజాస్వామ్యం బతకగలుగుతుందన్నారు. "రాచరిక వ్యవస్థలో రాజు చెప్పిందే చట్టం. కానీ ప్రజాస్వామ్యంలో రాజులు ఉండరు. పదవులకు ఎన్నికైన ప్రతివారూ సేవకులే, చట్టం పరిధిలో వ్యవహరించాల్సిన వారే" అని జేపీ ఉద్ఘాటించారు. అందుకే ఎంతో ప్రజాదరణ వున్న లాలూప్రసాద్ యాదవ్, జయలలిత వంటి వారు సైతం క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొన్నప్పుడు ముఖ్యమంత్రి పదవులకు రాజీనామా చేశారన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల పతనాన్ని ఎలా ఆపాలో, తిరిగి విలువల్ని ప్రతిష్ఠించాలో అన్ని పార్టీలూ, మీడియా, స్వచ్ఛంద సంస్థలు, చదువుకున్న వారు, ఆలోచనాపరులు తీవ్రస్థాయిలో దృష్టి సారించాలని జేపీ అన్నారు. హైదరాబాద్ రాష్ట్రానికి, ఆంధ్రరాష్ట్రానికి, ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రులుగా చేసిన బూర్గుల రామకృష్ణారావు, టంగుటూరి ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డిల నిజాయతీ, విలువలు, త్యాగనిరతి నుంచి ఈవేళ మనం ఎక్కడికి దిగజారామో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. 26 ఏళ్ల క్రితం తాను ప్రకాశం కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పుడు టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు తన వద్ద బంట్రోతుగా పనిచేశాడన్నారు.

"మనం ఎంతో ప్రేమతో, అంకితభావంతో రాజ్యాంగం అనే ఒక అద్భుత దేవాలయాన్ని నిర్మించుకున్నాం. ఎన్నో కళాఖండాలతో దాన్ని తీర్చిదిద్దుకున్నాం. కానీ ఆ దేవాలయంలో దేవతామూర్తుల్ని ప్రతిష్ఠించేలోపే దెయ్యాలు ప్రవేశించాయి" అని రాజ్యాంగ నిర్మాత డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎప్పుడో చెప్పిన మాటలు మనకో హెచ్చరికగా పనిచేయాలన్నారు. చట్టబద్ధ

పాలనను కులం, మతం, ప్రాంతం, భాష వంటి అంశాలు ప్రభావితం చేస్తూ జాతిహితాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవటానికి మనం నిజాయతీగా సమీక్ష చేసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీకి, సీబీ సీఐడీకి స్వయంప్రతిపత్తి కల్పించాలని లోక్‌సత్తా పార్టీ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేస్తుందని జేపీ ప్రకటించారు. ప్రజాజీవితం నుంచి అవినీతిని అంతం చేసేందుకు వ్యవస్థీకృత ఏర్పాట్లు చేయాల్సిన అవసరంపై ప్రజలలో చైతన్యం, అవగాహన పెంపొందించేందుకు కమ్యూనిస్టు పార్టీలు, పౌరసంఘాలతో సంప్రదించాక, ఆగస్టు 9 నుంచి డిసెంబర్ 9 వరకూ లోక్‌సత్తా ఒక పెద్ద ఉద్యమాన్ని ప్రారంభిస్తుందని జేపీ తెలిపారు. కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపా ఇలా అన్ని పార్టీలలో నిజాయతీపరులు ఉన్నారని వారందరూ ముందుకు కదలాల్సి వుందని అన్నారు.

విద్వేషాలకు లోనుకాకుండా, పరస్పర ఆరోపణలకు దిగకుండా, రెచ్చగొట్టే చర్యలకు దిగకుండా శాంతియుతంగా తమ భావాల్ని ప్రచారం చేసుకోవాలని అన్నివర్గాల ప్రజలకూ జేపీ విజ్ఞప్తి చేశారు. ఎన్ని వైఫల్యాలున్నా న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి, నిష్పాక్షికతను మనం ఇప్పటికీ కాపాడుకోగలుగుతున్నామని, కోర్టుల తీర్పులను గౌరవించాలని జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

లోక్‌సత్తా పార్టీ నేతలు వి. లక్ష్మణ్ బాలాజీ, బండారు రామ్మోహనరావు, పి. భాస్కరరావు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ◆

# ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేయటం అవినీతిపై పోరునే దెబ్బతీస్తుంది

## జాతినిర్మాణం మీద దృష్టిపెట్టాలని అన్నా బృందానికి జేపీ హితవు

"ఎటువంటి హేతుబద్ధత లేకుండా, సహజ, సమ న్యాయ సూత్రాలను గాలికొదిలేసి అత్యుత్సాహంతో, నిర్లక్ష్యపూరితంగా ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేయటం వల్ల అవినీతిపై మనం చేస్తున్న సంఘటిత పోరాటం దెబ్బతింటుంది" అని అన్నా హజారే బృందానికి లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ హితవు పలికారు.

**ప్రధానమంత్రి డా॥ మన్మోహన్ సింగ్‌పై, మరో 14మంది కేంద్రమంత్రులపై చేసిన ఆరోపణల మీద న్యాయమూర్తుల బృందం విచారణ జరపాలని అన్నా బృందం తాజాగా చేసిన డిమాండ్‌పై జేపీ తీవ్రంగా స్పందిస్తూ...** కాదని నిరూపించుకునే వరకూ ప్రతి నాయకుడూ అవినీతిపరుడే, ప్రతి ప్రభుత్వ నిర్ణయమూ అవినీతిమయమే అనే ధోరణి ఖచ్చితంగా వినాశకర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు.

"రాజకీయాలలో ఉన్నవారంతా చెడ్డవాళ్లు, రాజకీయాల బైట ఉన్నవాళ్లంతా దేవతామూర్తులు అని భావించటంకన్నా అర్థరహితమైన, అవాస్తవికమైన భావన ఇంకోటి లేదు.

"అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నవారు సత్యం పట్ల, సాక్ష్యాధారాల పట్ల గౌరవంతో ఉండాలితప్ప గాలికబుర్లని, ఊహాగానాలని ఆధారం చేసుకోకూడదు" అని జేపీ అన్నారు.

వ్యవస్థల్ని నిర్మించటంతోపాటు నిజాయతీని, సమర్థతని ప్రోత్సహించే రాజకీయాల్ని రూపొందించటం మన తక్షణ కర్తవ్యం, అంతేగానీ అందరి మీదా నిరాధారంగా బురద జల్లుతూ అరాచక పరిస్థితిని సృష్టించటంకాదని జేపీ స్పష్టంచేశారు.

"రాజకీయాలు లేదా కొందరు నాయకుల విధానాలు మనకు నచ్చొచ్చు, నచ్చకపోవచ్చు. కొన్ని అంశాల పట్ల వారి తీరు మనకు చాలా బాధ కూడా కలిగించొచ్చు. అంతమాత్రం చేత అవినీతిపరులని వారి మీద ముద్ర వేయటం న్యాయాన్ని కాలరాయటమే అవుతుంది" అని జేపీ అన్నారు.

ఎటువంటి ఆధారాలు, హేతుబద్ధత లేకుండా అన్నా హజారే బృందంపై గతంలో ఆరోపణలు వచ్చినప్పుడు కూడా లోక్‌సత్తా ఇదే వైఖరిని ప్రదర్శించిందని జేపీ గుర్తుచేశారు.

ప్రతీకార ధోరణులకు, దురుద్దేశపూరిత ప్రచారానికి ప్రజాజీవితంలో స్థానం లేదని జేపీ స్పష్టంచేశారు. త్వరితగతిన న్యాయం పొందటానికి ప్రత్యర్థికి న్యాయం అందించటమే సరైన మార్గమని మహాత్మాగాంధీ చెప్పిన మాటల్ని జేపీ ఈ సందర్భంగా ఉటంకించారు. "ప్రత్యర్థుల నుంచి మనం ఆశిస్తున్న సుహృద్భావాన్ని, గౌరవాన్ని మనం వారికి కూడా అందించకపోతే, సమాజం ప్రత్యక్ష నరకంగా మారిపోతుంది. జాతి, దేశం అనే భావనలు కేవలం ఊహలకే పరిమితమవుతాయి" అని జేపీ అన్నారు.

"మీడియాలో హెడ్‌లైన్స్ మీద కాకుండా జాతి నిర్మాణం మీద దృష్టి పెట్టండి" అని అన్నా హజారే బృందానికి జయప్రకాష్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు. ◆

### హైదరాబాద్‌కు మంచినీరు

# లోక్‌సత్తా ప్రతిపాదనకు ఆమోదం

## కృష్ణా మూడో దశకు మోక్షం..!

*హైదరాబాద్‌కు మంచినీరు. కృష్ణా, గోదావరి నదుల నుంచి నీరు తీసుకురావడం. ఏది సరైన మార్గం, ప్రత్యామ్నాయం దశాబ్దాకాలంగా నలుగుతున్న సమస్య మొదటి నుంచి లోక్‌సత్తా ఈ విషయంలో ఒకే మాట చెబుతుంది. గోదావరి నది జలాలని తెలంగాణ జిల్లాల తాగునీటి అవసరాలకు వాడలని ఎల్లంపల్లి నుండి హైదరాబాద్‌కు మంచినీటి కోసం వేసే పైపులైన్ వెళ్లె మార్గంలో కరీంనగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాలలోని గ్రామాలకు మంచినీటి సరఫరా చేయాలని కోరింది. హైదరాబాద్ మంచినీటి కోసం కృష్ణాజలాలనే తరలించాలని లోక్‌సత్తా ప్రభుత్వానికి ఒక లేఖ రాసింది. ఖర్చు రూపంగా చూసిన ఇది సరైన ప్రత్యామ్నాయమేనని ఎలుగెత్తి చాటింది. చివరికి ప్రభుత్వం కృష్ణాజలాలనే మూడవ పైపులైన్ ద్వారా హైదరాబాద్‌కు తరలించాలని నిర్ణయించింది. ఇది లోక్‌సత్తా పార్టీ విజయమే. రోశయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాసిన లేఖను కూడా ఇక్కడ ప్రచురిస్తున్నాం.*

మునుపెన్నడూలేని రీతిలో నగరవాసులను వేధిస్తున్న నీటి సమస్య ఇప్పటికిప్పుడు తీరకున్నా... మరో ఏడాదిలో కొలిక్కి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిన్నటిదాకా ఫైళ్లలోనే నానుతున్న కృష్ణా మూడో దశ పథకానికి ఎట్టకేలకు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అంగీకరించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉత్తర్వుల రూపంలో అనుమతి వస్తే... నగరవాసుల దాహార్తికి ఉపశమనం కలిగించే పథకం రానున్న వేసవి నాటికైనా అందుబాటులోకి వచ్చే సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం అంగీకారం... ఉత్తర్వుల రూపంలో రెండు, మూడు రోజుల్లో వెలువడనుందని జలమండలి అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### పథకం తీరు :

**వ్యయం :** రూ॥1677 కోట్లు

**నీటి వనరు :** నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నుంచి 5.5 టీఎంసీల సేకరణ.

**ప్రయోజనం :** నగరానికి అదనంగా రోజుకు 90 మిలియన్ గ్యాలన్ల కృష్ణా జలాలు అందడం.

**పైపులైను పొడవు :** 116 కిలోమీటర్లు

**నిర్మాణాలు :** మూడు ప్రాంతాల్లో 90 మిలియన్ గ్యాలన్ల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాలు, పంపుహౌజ్‌లు, 117 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం.

**భూసేకరణ :** తుక్కుగూడ వద్ద మినహా సమగ్రంగా గతంలోనే భూసేకరణ పూర్తయింది.

**పథకం వ్యవధి :** 18 నెలలు

### పథక స్వరూపం :

- నల్గొండ జిల్లాలోని పుట్టంగండి వద్ద (సాగర్ డ్యాం బ్యాక్ వాటర్) నిర్మించిన ఎలిమినేటి మాధవరెడ్డి రిజర్వార్ నుంచి నీటిని పంపింగ్ ద్వారా అక్కంపల్లి అనే రిజర్వాయర్‌కు తరలిస్తారు.
- అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి జలమండలి కోదండాపురం వద్ద నిర్మించిన మంచినీటి శుద్ధి కేంద్రానికి పైపులైను ద్వారా సుకరిస్తుంది.
- ప్రస్తుతం కృష్ణా రెండు దశల కోసం రోజుకు 180 మిలియన్ గ్యాలన్లను సేకరిస్తుంది. ఇందుకోసం రెండు దశలకూ శుద్ధి కేంద్రాలు, పంపింగ్ హౌజ్‌ల నిర్మాణం జరిగింది. మూడో దశ పూర్తయితే అదనంగా 90 మిలియన్ గ్యాలన్లు సేకరించాల్సి ఉంటుంది.
- కోదండాపురం వద్ద శుద్ధి చేసిన నీటిని పైపులైన్ల ద్వారా నసర్లపల్లి, గొడకొండ్ల, గునగల్ శుద్ధి కేంద్రాల్లోనూ శుద్ధి చేసి... చివరకు నగర శివారులోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న రిజర్వాయర్‌లోకి తరలిస్తారు.
- మొదటి రెండు దశల్లో సాహెబ్‌నగర్ వరకు తీసుకువచ్చినా... మూడో దశలో మాత్రం అంతకుముందే నీటిని మళ్లించేందుకు డిజైన్ రూపొందించారు.
- బెంగుళూరు గేటు వద్ద ఉన్న అవుటర్ రింగు రోడ్డు నుంచి 90 మిలియన్ గ్యాలన్ల నీటిని రెండు భారీ పైపులైన్లు (రింగ్ మెయిన్స్) ద్వారా మళ్లిస్తారు. ఇందులో ఒకటి అల్వాల్, మరో లైను మైలారుదేవులపల్లి రిజర్వాయర్‌కు వెళుతుంది.
- తద్వారా నగర వ్యాప్తంగా కృష్ణా నీటిని సరఫరా చేసేందుకు సాంకేతికంగా వెసులుబాటు దొరుకుంది. ◆

# హైదరాబాద్‌కు గోదావరి వద్దు - కృష్ణాజలాల్నే తెండి

## జేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసిన లోక్‌సత్తా బృందం

గోదావరి తాగునీటి ప్రాజెక్టును రద్దుచేసి హైదరాబాద్ నగరం తాగునీటి అవసరాలకు కృష్ణాజలాల మూడోదశ పథకాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి కె. రోశయ్యకు లోక్‌సత్తా పార్టీ విజ్ఞప్తి చేసింది.

దాంతోపాటు, కృష్ణానదికి అక్టోబర్, 2009లో అనూహ్యస్థాయి వరదలు వచ్చిన నేపథ్యంలో నది పరివాహక ప్రాంతంలో ప్రాణనష్టాన్ని, ఆస్తినష్టాన్ని నివారించేందుకు యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టును చేపట్టాలని కూడా ముఖ్యమంత్రిని పార్టీ కోరింది.

పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలోని లోక్‌సత్తా బృందం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి... ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను హైదరాబాద్ తాగునీటి అవసరాలకు మళ్లించటం రిస్కుతో. భారీ వ్యయంతో కూడుకున్నదని, విలువైన కాలం వృధా అవుతుందని వివరించింది. అందుకు భిన్నంగా నాగార్జునసాగర్ నీటినిల్వ మీద ఆధారపడిన కృష్ణా మూడోదశ పథకం త్వరితగతిన పూర్తవుతుందని, గోదావరి స్కీముకయ్యే ఖర్చులో చాలా తక్కువ మాత్రమే ఖర్చవుతుందని తెలిపింది.

గ్రేటర్ హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో తాగునీటి సరఫరా అనిశ్చిత పరిస్థితిని ఈ సందర్భంగా లోక్‌సత్తా బృందం సీఎం దృష్టికి తీసుకెళ్లింది. జీహెచ్ఎంసీ ప్రాంతంలో ప్రస్తుతం తాగునీటి డిమాండ్ 300 ఎంజీడీ ఉండగా, నీటి సరఫరా సామర్థ్యం 330 ఎంజీడీ ఉందని, అయితే ఇందులో కృష్ణానది నుంచి వచ్చే 180 ఎంజీడీ మాత్రమే నికరంగా వచ్చే జలాలని తెలిపింది. కృష్ణా మొదటి, రెండు దశల వల్ల ఈ మేర తాగునీటికి గ్యారంటీ ఏర్పడిందని తెలిపింది.

కృష్ణా మూడోదశ పథకాన్ని చేపట్టాలని బృందం ముఖ్యమంత్రిని కోరింది. సుమారు రూ.600కోట్లు ఖర్చయ్యే ఈ పథకం వల్ల 90 ఎంజీడీ (5.5 టీఎంసీలు) నీటి సరఫరా పెరుగుతుందని పేర్కొంది. ఈ పథకం 12-15 నెలల్లో పూర్తవుతుందని తెలిపింది. 135 ఎంజీడీ నీటిని తెచ్చినా కూడా ఖర్చు రూ.900 కోట్లే అవుతుందని, గోదావరి స్కీముకయ్యే వ్యయంలో అది కేవలం 25శాతం మాత్రమేనని వివరించింది.

2007-08లో చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టు... 8 టీఎంసీల (135 ఎంజీడీ) నీటిని ఎల్లంపల్లి బ్యారేజీలో రెండు కిలోమీటర్ల మేర ఎగువ ప్రవాహం నుంచి తెచ్చేందుకు ప్రతిపాదించిందని పేర్కొంది. రూ.3375 కోట్లు ఖర్చయ్యే ఆ ప్రాజెక్టులో 196 కి.మీ మేర పైపులైను, నాలుగు దశల్లో పంపింగ్, ఒక దశలో గ్రావిటీ, 506 మీటర్ల ఎత్తిపోతల ఉన్నాయన్నారు. గోదావరి ప్రాజెక్టుకు కనీసం 5 నుంచి 8 ఏళ్లు పడుతుందని, ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణంలో ఆలస్యాల వల్ల మరింత సమయం కూడా పట్టవచ్చని చెప్పారు. బ్యారేజీకి, పైపులైన్‌కు ఇప్పటివరకూ భూసేకరణ కూడా జరగలేదన్నారు. కృష్ణాకు సంబంధించి, 400 టీఎంసీల భారీ రిజర్వాయర్ నాగార్జునసాగర్ వద్ద ఉండటంతోపాటు రెండు దశల్లో పైపులైన్లను కూడా ఇప్పటికే ఏర్పాటు చేశారన్నారు.



తాగునీటికి ఎల్లంపల్లిపై ఆధారపడటం సరికాదని లోక్‌సత్తా బృందం పేర్కొంది. ఎల్లంపల్లి... శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు దిగువ ప్రవాహంలో, గోదావరి-ప్రాణహిత సంగమానికి ఎగువ ప్రవాహంలో ఉంది. శ్రీరాంసాగర్‌కు దిగువన, ఎల్లంపల్లి వరకు 75శాతం గ్యారంటీతో నీటిలభ్యత కేవలం 23 టీఎంసీల మేర మాత్రమే. 95శాతం గ్యారంటీతో ఎల్లంపల్లి వద్ద పుష్కలంగా ఉన్నప్పుడు లభ్యత 8.75 టీఎంసీలు మాత్రమే. 100శాతం గ్యారంటీతో ఎల్లంపల్లి వద్ద లభ్యత నికరంగా శూన్యం. నాగార్జునసాగర్ విషయంలో రిజర్వాయర్ డెడ్‌స్టోరేజీ కూడా 90 టీఎంసీలు ఉంటుందని, లభ్యత తక్కువగా ఉన్న సంవత్సరాల్లో కూడా ఏడాదంతా నీటిసరఫరాకు ఢోకా ఉండదు అని బృందం సీఎంకు వివరించింది.

ఎల్లంపల్లి బ్యారేజీ నీటిని చిన్న ఎత్తిపోతలలతో చుట్టుపక్కల ప్రాంతాల్లో సాగుకు వినియోగించుకోవాలని లోక్‌సత్తా నేతలు సూచించారు.

కృష్ణానది కరకట్టల పటిష్టతకు సాయం అందించేందుకు కేంద్రప్రభుత్వం చేసిన ప్రతిపాదన గురించి కూడా జేపీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కేంద్ర సాయం కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించి పంపించవలసిందిగా సీఎంను కోరారు. ప్రధానమంత్రికి జేపీ ఇచ్చిన విజ్ఞాపనపత్రానికి సంబంధించి కేంద్రప్రభుత్వం ఆ ప్రతిపాదన చేసింది.

2009, అక్టోబర్‌లో కృష్ణానదికి 25 క్యూసెక్కుల వరద వచ్చిందని, అయితే కరకట్టలు మాత్రం 10-11 లక్షల క్యూసెక్కుల వరదను మాత్రమే తట్టుకునే సామర్థ్యంతో నిర్మితమయ్యాయని జేపీ చెప్పారు. అప్పుడు నాగార్జునసాగర్‌లో అదనపు నిల్వ సామర్థ్యం గణనీయంగా ఉండటంతో చాలావరకు వరద ప్రవాహాన్ని రిజర్వాయర్‌లో నిల్వచేసే అవకాశం లభించిందని, అయినా కూడా కృష్ణా కుడికాలువ కట్ట రేపల్లె-భట్టిప్రోలు ప్రాంతంలో అక్టోబర్, 2009లో తెగిపోయిందని పేర్కొన్నారు.

కర్నూలు, మహబూబ్‌నగర్, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని దాదాపు కోటిమంది ప్రజలకు రక్షణకోసం కృష్ణానదిలో, దాని ఉపనదుల్లో వరద నిర్వహణ సామర్థ్యాన్ని బలోపేతం చేయటం, 25లక్షల క్యూసెక్కుల గరిష్ట వరద నీటిని తట్టుకునే విధంగా కరకట్టల్ని పటిష్ట పరచటంతోపాటు ఇతర నిర్మాణసంబంధ ఏర్పాట్లను మెరుగుపరచాలని జయప్రకాష్ నారాయణ్ ముఖ్యమంత్రిని కోరారు.

లోక్‌సత్తా బృందంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మతోపాటు పార్టీ నేతలు కటారి శ్రీనివాసరావు, వై.డి రామారావు, భీశెట్టి బాబ్జీ, వి. లక్ష్మణ్ బాలాజీ, జి. రాజారెడ్డి, వి. విజయేందర్ రెడ్డి, పి. రవిమారుత్, ఎన్. సరోజాదేవి, డి.లక్ష్మి కూడా ఉన్నారు. ◆

# తెలంగాణపై తీర్మానం పెడితే మద్దతు ఇస్తాం : జేపీ



తెలంగాణాపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెడితే... లోక్‌సత్తా పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ అన్నారు. పరకాల ప్రచారానికి వచ్చిన సందర్భంగా హన్మకొండలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల తెలంగాణ కావాలని, పెద్దల తెలంగాణ కాదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపందుకునేందుకు 14(ఎఫ్) కారణమని దానిపై పోరాటం చేసింది తామేనన్నారు. అలాగే 610 జీవో అమలు విషయంలోనూ తాము ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఏసీబీ లాంటి సంస్థలకు స్వయం ప్రతిపత్తి ఉండాలని తాము హైకోర్టులో కేసు వేయనున్నట్టు జేపీ వివరించారు. ఆయన లోక్‌సత్తా అభ్యర్థి మహేశ్వరపు గట్టయ్యతో కలిసి పరకాల, ఆత్మకూర్, గీసుకొండ, సంగెం మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# పోర్టుల పేరుతో తీరం కబ్జాను ఆపండి

**వాన్‌పిక్, ఇతర ప్రైవేటు పోర్టులకు వేల ఎకరాల తీరప్రాంతాన్ని ఎలా దోచిపెడతారు? ఆ ఒప్పందాల్ని రద్దుచేయాల్సిందే**

**సాక్ష్యాధారాలతో అసెంబ్లీలో ఆనాడే రాష్ట్ర సర్కారును నిలదీసిన జయప్రకాష్ నారాయణ్**

ప్రజాప్రయోజనాలను గాలికొదిలేసి దక్షిణ కోస్తా తీరప్రాంతంలో వేల ఎకరాల్ని చట్టవిరుద్ధంగా లాలూచీపడి ఒక ప్రైవేటుగ్రూప్‌నకు కేటాయిస్తూ చేసుకున్న వాన్‌పిక్ తదితర ప్రైవేటు పోర్టుల ఒప్పందాల్ని రద్దుచేయాలని, కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన పోర్టు–షిప్‌యార్డును ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా పార్టీ 2010 నుంచి డిమాండ్ చేస్తోంది. వాన్‌పిక్, ఇతర పోర్టుల కోసం 348 కి.మీ కోస్తాతీరాన్ని ప్రైవేటుసంస్థకు ఏ లెక్కన కేటాయించారని, అలా ధారాదత్తం చేసే అధికారం ఎవరిచ్చారని లోక్‌సత్తా పార్టీ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, చర్యలు తీసుకోకుండా మొద్దునిద్ర నటిస్తున్న ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకు పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ సాక్ష్యాధారాలతో సహా అసెంబ్లీలో నిలదీశారు. చివరకు ప్రభుత్వం దిగివచ్చి... భూసేకరణపై సమీక్ష జరిపి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చేలా చేశారు.

మార్చి 8, 2011న అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వాన్‌పిక్, ఇతర ప్రతిపాదిత పోర్టులకు తీరప్రాంతాన్ని వందల కిలోమీటర్ల మేర గుత్తాధిపత్యం కేటాయించటాన్ని లేవనెత్తి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కదిలించేలా జయప్రకాష్ నారాయణ్ సంధించిన ప్రశ్నలు, లేవనెత్తిన హేతుబద్ధ వాదనలు స్థూలంగా...

"కోస్తా తీరప్రాంతంలో 348 కి.మీను ఒకే గ్రూప్‌నకు గుత్తాధిపత్యంగా ధారాదత్తం ఎలా చేశారు అని నేను లేవనెత్తిన ప్రశ్నకు సంబంధిత మంత్రిగారి సమాధానం చాలా అమాయకంగా, ఏ రకమైనా ఇబ్బందీ లేదన్నట్టు, అది చాలా సాధారణ అంశమన్నట్టు ఉంది. కానీ ఈ అంశం అత్యంత గంభీరమైన విషయం.

ఖచ్చితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి మద్దతు, ప్రోత్సాహం ఇవ్వాలి. అందునా మనరాష్ట్రంలోని వారి పట్ల మరింత సద్భావన, తోడ్పాటు ఇవ్వాలి. పెట్టుబడులు పెడితే లాభం వస్తుందనే విశ్వాసం కల్పించాలి. కానీ అదేసమయంలో సహజవనరుల కేటాయింపులో కొన్ని మౌలికమైన ప్రమాణాలు ఉండాలి. ఈ గాలిని, వెలుతురును, నీటిని, 2–జీ స్పెక్ట్రాన్ని, గనులను అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమొచ్చినట్టు అప్పనంగా ధారాదత్తం చేయటం సహించరానిది. ఆ అధికారం పాలకులకు ఎవ్వరూ ఇవ్వలేదు. 5,000 సంవత్సరాల చరిత్ర




గల దేశం ఎటుపోయినా ఫర్వాలేదు, రాబోయే తరాలు ఏమైనా మాకనవసరం అన్నట్టు చేస్తే అది ప్రభుత్వం వ్యవహరించాల్సిన తీరు ఎంతమాత్రం కాదు. ప్రకృతి వనరులు ఏ ఒక్కరి సొత్తూ కాదని 'ది కాన్సెప్ట్ ఆఫ్ పబ్లిక్ ట్రస్ట్ డాక్ట్రిన్' ద్వారా సుప్రీంకోర్టు తన తీర్పుల్లో స్పష్టంగా పేర్కొంది. సముద్రతీరం ప్రకృతివనరు కాదని ప్రభుత్వాన్ని చెప్పమనండి. 974 కి.మీ ఉన్న కోస్తా తీరాన్ని 9,000 కి.మీ చేయగలమని చెప్పమనండి. వాస్తవాల్ని జాగ్రత్తగా విశ్లేషించి చూడాలి.

నా వద్ద ప్రపంచంలోని అతిపెద్ద ఓడరేవుల వివరాలు ఉన్నాయి. 515 మెట్రిక్‌టన్నుల కార్గోతో (సరకు రవాణా) సింగపూర్ ప్రపంచంలో అతిపెద్ద ఓడరేవుగా ఉంది. దాదాపు సింగపూర్‌తో పోటీపడుతూ చైనాలోని షాంఘై 508 మిలియన్ టన్నుల కార్గో, ఐరోపాలోని రోటర్ డ్యాం 421, చైనాలోని టియాంజెన్ 365, నింగోజైషాన్ 361, హ్యాంగ్జీ 347, చింగ్‌డా 278, హాంకాంగ్ 259, చిన్షువాంగ్డో 252 మిలియన్ టన్నుల

కార్గో సామర్థ్యం కలిగిన పెద్ద ఓడరేవులు. భారతదేశంలోని పోర్టులన్నీ కలిపి 560 మెట్రిక్ టన్నుల కార్గో కలిగి ఉంటే ఆ సామర్థ్యాన్ని దాదాపు ఒక్క సింగపూరే కలిగిఉందని అర్థమవుతుంది. ఒక్క చైనాలోనే కార్గో మనకంటే ఆరురెట్లు అంటే, 2,800 మెట్రిక్ టన్నులమేర ఉంది. మనం చైనాతో పోటీపడి 3,000-4,000 మెట్రిక్ టన్నుల కార్గోను అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేయాల్సిందిపోయి కొత్త ప్రాజెక్టులకు స్థలం ఇచ్చే పరిస్థితి లేకుండా రాష్ట్రంలో వందల కిలోమీటర్లు ధారాదత్తం చేశాం. బాపట్ల వద్ద ఎయిర్‌ఫోర్స్ కిచ్చే కొద్దిప్రాంతం, నదులు, డ్రెయిన్లు సముద్రంలో కలిసే కాస్త ప్రాంతం మినహాయించి, దక్షిణంలో నెల్లూరు జిల్లా తడ నుంచి పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ వరకూ 348 కి.మీ మేర చీమలు దూరకుండా, కాకులు ప్రవేశించకుండా పంచేశాం. మూడు పోర్టుల పేరుతో, మూడూ ఒకే కంపెనీకి పంచేశారు. దేశ చరిత్రలో ఎక్స్‌క్లూజివ్ జోన్ అనే కాన్సెప్టే ఇంతవరకూ లేదు. ఏ చట్టంకిందా లేదు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడిజాబితాలోని (కంకరెంట్) సబ్జెక్ట్. దేశంలో ఏ పోర్టుకీ చేయలేదు. కేంద్రప్రభుత్వం కింద ఉన్న పెద్ద పోర్టు విశాఖపట్నంసామర్థ్యం 65 మిలియన్ టన్నులు ఉంటే, వాటర్‌ఫ్రంట్ కేవలం 13-15 కి.మీ మాత్రమే ఇచ్చారు. మేజర్‌పోర్టు న్యూమంగళూరు పోర్టుకు 1.7 కి.మీ, కొచ్చిన్ ద్వీపం కాబట్టి 36 కి.మీ, బంబాయి 13 కి.మీ, నవీ ముంబయి 14 కి.మీ, కాండ్లా 36 నుంచి కనిష్టంగా 1.7 కి.మీ మాత్రమే కేటాయించారు. తూర్పుతీరంలో కేంద్రం అధీనంలో ఉన్నవి బెంగాల్‌లోని హాల్దియా, కలకత్తా కూడా కలిపి మొత్తం 79 కి.మీ మాత్రమే వాటర్‌ఫ్రంట్‌ను కలిగి ఉన్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దక్షిణ తీరప్రాంతంలో ఏ స్థాయిలో, ఎంత వరకూ వస్తాయో కూడా తెలియని మూడు పోర్టులకు వాటర్‌ఫ్రంట్, ఎక్స్‌క్లూజివ్ జోన్ పేరుతో 348 కి.మీ ఇచ్చేసింది. చివరకు కేంద్ర ప్రభుత్వం పోర్టు-షిప్‌యార్డును పెడతామంటే స్థలం లేకుండా పోయింది. ఇదేదో కేంద్రం ప్రేమతో మనకు ఇస్తున్నది కూడా కాదు. మన ఆస్తుల్ని డిఫెన్స్‌కు అమ్మటం వల్ల వచ్చిన రూ.1000కోట్లతో ఇక్కడ పోర్టు-షిప్‌యార్డును ఇస్తామని కేంద్రం చెప్పింది. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక లేఖ కూడా రాశారు. అయితే రాచరికపు ధోరణితో పంపిణీ చేయటం వల్ల తీరంలో ఎక్కడా ఖాళీలేకుండా పోయింది.

ఈ నేపథ్యంలో 1. ఇంత కీలక నిర్ణయం విషయంలో కేంద్రప్రభుత్వ అనుమతి తీసుకున్నారా? 2. వాటర్‌ఫ్రంట్ కేటాయింపులో రాష్ట్రప్రభుత్వానికేమైనా కేంద్రం నుంచి




నిబంధనలు ఉన్నాయా? ఉంటే వాటిని పాటించారా? 3. అసలు ఎక్కడన్నా దేశంలో ఈ పోర్టు కోసం వాటర్‌ఫ్రంట్‌కాకుండా ఎక్స్‌క్లూజివ్ జోన్‌గా నిజాంగారి ఫర్మానాలా రాసిచ్చేయటం ఉందా? 4. ఇవన్నీ కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా వచ్చిన ప్రైవేటు ప్రాజెక్టులు. వీటిని నాక్కావలసిన వాళ్లకు, తమ్ముడు, బామ్మర్దికి ఇవ్వకూడదు. కాంపిటీటివ్ బిడ్డింగ్ చేస్తున్నప్పుడు ఆ బిడ్ డాక్యుమెంట్లలో ఈ రకమైన ఎక్స్‌క్లూజివ్ జోన్ ఉంటుందని నిర్దిష్టంగా ప్రకటన చేశారా? చేయకపోతే ఎవరిచ్చారు మీకా హక్కు? ఎం.వో.యూల ద్వారా మీ ఇష్టమొచ్చినట్టు ఎలా మారుస్తారు?

1996-97లో ఒక ఆర్డర్, 2004, 2007, 2009లో ఆర్డర్లు ఇచ్చారు. 2011లో మరో ఆర్డర్ ఇస్తారేమో. ముఖ్యమంత్రే చెబుతున్నారు ఇక ఏమీ ఎవరికీ కేటాయించటానికి మిగలలేదని. ఇక పార్టీలు వేరే అక్కర్లేదు. మీరు ఈ విషయంలో ఎం.వో.యూలను సవరించి ఏకపక్షంగా, ప్రజల అనుమతిలేకుండా, కేంద్ర ప్రభుత్వ అనుమతిలేకుండా, ప్రజాసంక్షేమం పాటించకుండా ఒప్పందం కుదుర్చుకున్నారు. గతంలో మీరే కుదుర్చుకున్న ఒప్పందం 6.2 పేరాలో ప్రజాసంక్షేమం కింద దీనికి నిర్దిష్ట మార్పులు ఇప్పటికైనా చేస్తారా? ఈవేళ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం, పరిశ్రమలకోసం, అందుకోసం పోటీవాతావరణాన్ని పెంపొందించటం కోసం, కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే ప్రాజెక్టు కోసం ఏకతాటి మీద పోరాడాల్సి ఉంది."

పోటీ బిడ్డింగ్ ఇచ్చాక మళ్లీ రకంగా మార్చారు? ఎవరిచ్చారు మీకా అధికారం?

మంత్రిగారు సభను పక్కదోవ పట్టిస్తున్నారు

పత్రాలు, ఎం.వో.యూలు సభ ముందు పెట్టండి: జేపీ

"ప్రైవేటు సంస్థల ప్రయోజనాలను హేతుబద్ధంగా కాపాడాలనటంలో ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన పన్లేదు. ఏ ప్రభుత్వమో నాకనవసరంగానీ ఒప్పందం చేసుకున్నప్పుడు రెండు పనులు చేశారు– ఒక సంస్థ భారీ పెట్టుబడులు పెట్టినప్పుడు చుట్టుపక్కల 10–20 కి.మీ లోపు పోటీ వస్తే ఇబ్బందికాబట్టి ఫస్ట్ రైట్ ఆఫ్ రెఫ్యూజల్ ఉండాల్సిందే. ప్రజాప్రయోజనాల కోసం, అంటే, భారత ప్రభుత్వం కావచ్చు, నేవీ కావచ్చు, మరో కీలకావసరం కావచ్చు, అందుకోసం స్థలాల్ని సేకరించి ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఏ రకంగా దీన్ని మార్చారు? ఎవరిచ్చారు మీకీ అధికారం? ఒకసారి కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా ఇచ్చాక ఎందుకు మార్చారు? వందల కిలోమీటర్ల తీరాన్ని ఎక్స్‌క్లూజివ్ జోన్ పేరుతో ఎలా ధారాదత్తం చేశారు? ప్రజాసంక్షేమం, పారదర్శకత అంటున్నారు ఎం.వో.యూని, ఫైళ్లను, ప్రభుత్వ విధానాలను పోర్టులవారీగా సభ ముందు పెట్టండి. రాష్ట్ర ప్రయోజనాల్ని, సహజ వనరుల్ని కాపాడాలని, పోటీని పెంచి పరిశ్రమలను సాధించాలని అన్నిపార్టీలవారూ కోరుకుంటున్నారు.

1. భారత ప్రభుత్వం నుంచి మీకేమైనా నిర్దిష్టంగా గుత్తాధిపత్యం ఇవ్వకండి, ఇస్తే ఒక జెట్టీ ఇవ్వండి అని సూచనలు ఏవైనా వచ్చాయా?...

అలాంటి సూచనలు అందలేదని మంత్రి చెబుతున్నారు. కానీ ఒక బటన్ స్విచ్ నొక్కితే నాకు ఆ సమాచారం వచ్చింది. కేంద్రం విదేశాల్లో ఉంది, మాకు ఈ–మెయిళ్లు రావు, ఢిల్లీకి ఫోన్ చేయటానికి పదిహేను రోజులు పడుతుంది అన్నట్టు మంత్రి మాట్లాడుతున్నారు. ఇది సభను పక్కదోవ పట్టించటమే.

2. ఆస్తిహక్కు ప్రాథమిక హక్కు కాదు. ఈదేశంలో మీ సొంత ఆస్తి, తరతరాలుగా వస్తున్న ఆస్తిని కూడా సేకరించే హక్కు ప్రభుత్వానికి ఉంది. మనమిచ్చిన హక్కు ఇది. ఒక గనులు కావచ్చు, 2–జీ స్పెక్ట్రం కావచ్చు, తీరప్రాంతం కావచ్చు, మనమిచ్చిన హక్కును మనమే తీసుకోవచ్చు. అందుకోసం గతంలో మీరు చేసిన ఎం.వో.యూ ప్రకారమే కేటాయింపుల్ని రద్దు చేయవచ్చు.

3. మంత్రిగారు నక్కపల్లి ప్రస్తావన తెచ్చారు. దేశంలో లక్షద్వీప్, అండమాన్ కాకుండా ఏడు తీరప్రాంత రాష్ట్రాల్లో మొత్తం 12 ప్రధాన పోర్టులు ఉంటే విశాఖపట్నం ఒక్క జిల్లాలోనే 2 పోర్టులు పెట్టమనటం ఎంత అనౌచిత్యం? రామాయంపేటలో ఎక్స్‌క్లూజివ్ హక్కుల్ని కేటాయించేశారు ఇంకెక్కడినుంచి ఇస్తారు? కేంద్రప్రభుత్వం అడిగితే ఇస్తామంటున్నారు... భారత ప్రభుత్వాన్ని బిచ్చగాళ్లను చేస్తున్నారా? అది ఉమ్మడి జాబితాలో అంశమై ఉండి, పదేళ్ల క్రితం వరకూ మాకో పోర్టు పెట్టండని అడుక్కునే స్థితిలో ఉండి, ఈవేళ భారత ప్రభుత్వం అడిగితే పోర్టు పెడతామనటం విచిత్రంగా ఉంది. ఇక్కడ పెట్టండి అని కోరి మనం తెచ్చుకోవాల్సింది పోయి వారడిగితే మేమిస్తామనటం ఎంత నిర్లక్ష్యం ఈ రాష్ట్ర, దేశ ప్రయోజనాల గురించి? జాతీయ ప్రయోజనాల గురించి?

భూమిని మనం ఫ్యాక్టరీల్లో ఉత్పత్తి చేసేది కాదు. అగిపెట్టెల్ని, పెన్నుల్ని, కాగితాల్ని తయారుచేసినట్టు భూమిని తయారుచేయలేం. భూమి శాశ్వత వనరు. తీరప్రాంతంలో వందలాది కిలోమీటర్లు ఒకరి చేతిలో పెట్టేసి మళ్లీ ప్రాజెక్టు కావాలంటే వారి దగ్గరకు వెళ్తున్నాం. ప్రభుత్వం వద్ద ల్యాండ్‌బ్యాంకుగా భూమి ఉండాలి. ప్రభుత్వం వద్ద భూమిని ఉంచుకుని ఏ ప్రాజెక్టుకు అవసరమైతే ప్రజాహితం దృష్ట్యా దాన్ని చేపట్టగలిగే పరిస్థితి ఉండాలి.

515 మిలియన్ టన్నుల కార్గో సామర్థ్యంతో ప్రపంచంలో అతిపెద్ద ఓడరేవు సింగపూర్‌కు కేటాయించింది కేవలం 480 హెక్టార్లు, అంటే 1200 ఎకరాలు. ఆంధ్రప్రదేశ్‌లో కంటే 51రెట్లు ఎక్కువ సామర్థ్యం ఉన్న సింగపూర్‌కు అంతకేటాయింపే చేస్తే మన రాష్ట్రంలో మాత్రం 25,000, 30,000 ఎకరాలు కేటాయించేశారు. పక్కన విద్యుత్ ప్రాజెక్టు పెట్టాలంటే పచ్చని పంటపొలాల్ని లాక్కుంటున్నారు, ఫైరింగుల్ని తీసుకొస్తున్నారు. ప్రకాశం జిల్లా కనపర్తిలో పక్కనే వాన్‌పిక్ భూమి ఉంటే వదిలేసి రెండు పంటల సాగుభూమిని లాక్కుంటూ రైతుల్ని రోడ్డెక్కిస్తున్నారు.

ఖచ్చితంగా మనం ప్రైవేటు ప్రాజెక్టుల్ని ప్రోత్సహించాలి. వారికి హేతుబద్ధమైన ప్రోత్సాహకాల్ని అందించాలి. లాభాలు వస్తాయన్న నమ్మకం కలిగించాలి. కానీ ఆ పేరుతో జాతి సహజవనరుల్ని ధారాదత్తం చేసే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదు. అది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. ఇది మంత్రిగారి పరిధికి మించిన విషయం కాబట్టి ముఖ్యమంత్రి స్పందించాలి. జీ 2 జీ రసాల్‌కైమాతో ఒప్పదం ఆ దేశ విదేశాంగమంత్రితో చేసుకున్నారా, రాయబారితో చేసుకున్నారా? ఎవరి సంతకం ఉంది అందులో? ఏమాత్రం పోటీ బిడ్డింగ్ లేకుండా వోక్స్‌వ్యాగన్‌లాగా చేసుకున్న ఒప్పందమది. దీన్ని కూడా ముఖ్యమంత్రి సమీక్షించాలి.

ఇక ముందు సభను పక్కదోవ పట్టించే వీలులేకుండా ఎం.వో.యూలు, ఇతర పత్రాలను సభ ముందు పెట్టాలి" అని జయప్రకాష్ నారాయణ్ డిమాండ్ చేశారు. ◆

# రగులుతున్న అగ్నిపర్వతం వ్యవసాయరంగం... పరువాకలో రుణాలే సాక్ష్యం

వర్షాల కోసం, కొత్త పంటల సాగుకు పెట్టుబడుల కోసం రైతులు, కౌలుదారులు ఎదురుచూసే కాలమిది. ఈ సమయంలో బ్యాంకు రుణాలు పెద్దఎత్తున ఉండాలి. కానీ గణాంకాలు చూస్తుంటే అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. సాధారణ పంటల సీజన్‌కు, రుణాలకు మధ్య ఎటువంటి పొంతన లేకుండాపోయిందని నాబార్డ్ (వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయబ్యాంకు) లెక్కలు చెబుతున్నాయి. కాస్త లోతుగా చూస్తే, వ్యవసాయరంగానికి రుణాలివ్వటంలో అలాంటి అసంబద్ధతలు ఇంకెన్నో కనిపిస్తున్నాయి. ఉదాహరణకు, 2000-2010 సంవత్సరాల మధ్యకాలంలో వ్యవసాయ రుణం 755శాతం మేర పెరిగి రూ.3,90,000 కోట్లకు చేరుకుంది. 2012-13 బడ్జెట్‌లో వ్యవసాయ రుణలక్ష్యాన్ని రూ.5,75,000కోట్లకి పెంచారు. అంతకుముందు సంవత్సరం అది రూ.4,75,000 కోట్లు మాత్రమే ఉంది. అయితే ఆ పదేళ్ల వ్యవధిలో, అంటే 2000-2010 మధ్యలో... వ్యవసాయ దిగుబడులు మాత్రం 18శాతం పెరుగుదలను మాత్రమే నమోదుచేశాయి. రుణాల పెరుగుదలకు, దిగుబడుల పెరుగుదలకు మధ్య ఎక్కడా పొంతన కనిపించటం లేదు. విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్లు వంటి ఇన్‌పుట్‌ల అమ్మకాల పరిస్థితి కూడా అదే తీరుగా ఉంది. ఒక్కో యూనిట్ జీడీపీ పెరుగుదలకు రుణ పెరుగుదల 1.3-1.5 మేర ఉంటుందనేది సాధారణ సూత్రం. ఆ సూత్రం ప్రకారం, వ్యవసాయరుణాలలో మూడురెట్ల పెరుగుదల వల్ల దిగుబడులు రెట్టింపు కావాలి. కానీ అటువంటిదేమీ కనిపించటం లేదని రిజర్వుబ్యాంకు వర్గాల పరిశీలనలో తేలింది. 1990ల కాలంలో వ్యవసాయ రుణాలను గణనీయంగా తగ్గించిన బ్యాంకులు తిరిగి పెద్దఎత్తున రుణాల్ని ఇస్తున్నా అవి వ్యవసాయరంగంలోకి వెళ్లటం లేదు. వ్యవసాయరంగం ఆర్థికంగా దారుణంగా దెబ్బతింటుండటంతో, అటు బ్యాంకులు, ఇటు రైతులు రుణాల డబ్బును వ్యవసాయరంగం బైటికి మళ్లిస్తున్నట్టు అర్థమవుతోంది.



వ్యవసాయమంటే ఓ తప్పనిసరి ఇబ్బందిలాగా బ్యాంకులు ఈవేళ భావిస్తున్నాయి. రుణాల ఎగవేత, తక్కువ వడ్డీల వంటి కారణాల వల్ల బ్యాంకులు ఈ రుణాల్ని ఎక్కువ రిస్కుగా భావిస్తున్నాయి. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం పాలకులు చేసే రుణమాఫీలు తాత్కాలికంగా రైతులకు ఆకర్షణీయంగా వున్నా దీర్ఘకాలంలో రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. మాఫీల్ని బ్యాంకుల్ని తీవ్రంగా నష్టపరుస్తుండటం వల్ల అవి తిరిగి రైతులకు రుణాలు ఇచ్చేందుకు సుముఖత చూపటం లేదు.

అయితే రిజర్వుబ్యాంకు నిబంధనల ప్రకారం మౌలికరంగమైన వ్యవసాయానికి 18శాతం రుణాల్ని ఇవ్వకపోతే తమకు కొన్ని సమస్యలు వస్తాయి కాబట్టి బ్యాంకులు తెలివిగా వ్యవసాయం పేరుతో మూడు కోణాలలో రుణాల్ని ఇస్తున్నాయి...

ఒకటి, నేరుగా రైతులకే రుణాలు ఇవ్వకుండా వ్యవసాయంతో సంబంధమున్నదన్న సాకుతో కంపెనీలకు రుణాలిస్తున్నాయి. ఉదాహరణకు, వ్యవసాయ పనిముట్లు, ఇతర అవసరాల్ని తయారుచేసే కంపెనీలకు, రైతులకు, గిడ్డంగులకు రుణాలిచ్చే నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు (ఎన్‌బీఎఫ్‌సీలకు) బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయి. ఇదంగా పరోక్ష వ్యవసాయ రుణమే అవుతుంది.

12వ ప్రణాళిక రూపకల్ప కమిషన్‌కు సలహానిచ్చే స్టీరింగ్ బృందం నివేదిక ప్రకారం... వ్యవసాయ రుణాలలో పరోక్ష రుణాల వాటా 2000 సంవత్సరంలో 16శాతముంటే, 2010 నాటికి అది 24శాతానికి పెరిగింది.

రెండోది, బ్యాంకులు అంకెలగారడీ చేస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగిసేటప్పుడు స్వల్పకాల వ్యవధి రుణాలనిస్తున్నాయి. మార్చిలో అప్పు ఇచ్చి ఏప్రిల్‌లో వసూలు చేసేసుకుంటున్నాయి. అందుకే ఏప్రిల్ 2009–జనవరి 2010 మధ్యకాలంలో వ్యవసాయరంగ రుణం రూ.3,00,000కోట్లు వుంటే, 2010 మార్చి నెలాఖరు నాటికి ఆ రుణం రూ.8,00,000 కోట్లకు చేరుకుని, 2010 ఏప్రిల్ నాటికి మళ్లీ రూ.3,00,000కోట్లకు చేరుకుందని పరిశోధనలో తేలింది.

మూడోది, తక్కువ రిస్క్ వుండే రైతులకు మాత్రమే బ్యాంకులు రుణాలిస్తుంటాయి. తక్కువ రిస్క్ అంటే, పెద్దఎత్తున భూమి కలిగినవారు, అభివృద్ధి చెందిన రాష్ట్రాలలోని రైతులన్న మాట. చిన్న, సన్నకారు రైతులు (2.5 హెక్టార్లలోపు భూమి కలిగిన రైతులు) మొత్తం వ్యవసాయదారులలో 83శాతం మేర వున్నా, వారి చేతులలో 43.5శాతం వ్యవసాయ భూమి వున్నా, వారికి లభిస్తున్న బ్యాంకు రుణం మాత్రం 24శాతమే.

అదేవిధంగా తాము చేస్తున్న పంటసాగు విస్తీర్ణం కంటే సంపన్న ప్రాంతాలు ఎక్కువ రుణాన్ని అందుకుంటున్నాయని కూడా లెక్కల్ని బట్టి తేలుతోందని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నిరుపమ్ మల్హోత్రా ఇటీవల 'అగ్రికల్చరల్ క్రెడిట్: ద ట్రూత్ బిహైండ్ ది అగ్రిగేట్ నంబర్స్' పేరుతో ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. దీంతోపాటుగా పట్టణ, మెట్రోనగర శాఖల నుంచి బ్యాంకులు ఎక్కువ రుణాల్ని ఇస్తున్నట్టు తేలుతోంది. పరోక్ష రుణమే అయినా, ప్రత్యక్ష రుణం కూడా వున్నా... మొత్తం మీద ఈ డబ్బంతా ఎటుపోతోందో స్పష్టమవటం లేదు. దాదాపు 8 కోట్ల మంది రైతులు ఇంకా వ్యవస్థీకృత రుణాల పరిధిలోకి రాకుండానే వున్నారని ప్రణాళికాసంఘ నివేదిక పేర్కొంటోంది.

వ్యవసాయం లాభసాటి కాకపోవటం వల్ల... వ్యవస్థీకృత పరిధిలో వున్న రైతులు వ్యవసాయం బైట ఆలోచిస్తున్నారు. పంటరుణాలపై 7శాతం వడ్డీని వారు చెల్లిస్తున్నారు. సకాలంలో చెల్లిస్తే 4శాతం వడ్డీనే. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు రూ.లక్షలోపు సకాలంలో చెల్లించే రైతులకు రుణమాఫీ అంటూ పథకాల్ని ప్రకటిస్తున్నాయి. దీనివల్ల బైట ఎక్కువగా ఉన్న వడ్డీరేట్ల ద్వారా లబ్ధి పొందేందుకు ఈ రుణాల్ని ఉపయోగించుకునే ధోరణులు ప్రబలుతున్నాయి. రైతులు వడ్డీవ్యాపారులుగా, వ్యవసాయేతర రంగాలలో పెట్టుబడులు పెట్టేవారుగా మారుతున్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా భూములలో పెట్టుబడులు పెడుతున్నారు. పంట రుణాలకు వడ్డీరేట్లు తక్కువగా ఉండటంతో, ఒకేసారి చెల్లించాల్సిన అవసరం లేకపోవటంతో ఇన్‌స్టాల్‌మెంట్ కట్టటానికి అనధికార రుణం తీసుకుని వెంటనే కొత్త పంట రుణం తీసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయి. అప్పు... మళ్లీ అప్పు... మరో అప్పు... ఇలా చిన్నరైతులు అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ వలయంలో ఎక్కువగా చిక్కుకుపోతున్నది చిన్న, సన్నకారు రైతులేనని, వీరు బ్యాంకుల నుంచే కాకుండా బైట వడ్డీవ్యాపారుల నుంచి కూడా రుణాలు

తీసుకుంటూ కోలుకోలేని రీతిలో అప్పులపాలవుతున్నారని విశ్లేషణలు తెలియచేస్తున్నాయి. బైట తెచ్చుకున్న రుణాలలో 36శాతం మొత్తాలకి వడ్డీ 20-25శాతం కాగా, మరో 38శాతానికి వడ్డీ 30శాతం, ఆపైనేనని నాబార్డ్ లెక్కలు చెబుతున్నాయి.

ఈ పరిస్థితిని మార్చాలంటే... వ్యవసాయానికి తప్పనిసరిగా ఇవ్వాల్సిన 18శాతం రుణంలో సగం విధిగా చిన్న, సన్నకారు రైతులకే నేరుగా వెళ్లాలని నాయర్ కమిటీ స్పష్టంచేస్తోంది. అలాగే చిన్న, సన్నకారు రైతుల అకౌంట్లు ఏటా 15శాతం పెరిగేలా చూడాలని పేర్కొంది.

ఒకవేళ ఇది అమలులోకి వచ్చినా కూడా రెండు అంశాలను పరిష్కరించాల్సి ఉంది. మొదటిది, రుణం అందుబాటులో ఉండటం. రైతులకు 51శాతం రుణాలు సహకార బ్యాంకుల ద్వారానే అందుబాటులో వున్నాయని 1991లో మెహరోత్రా కమిటీ పేర్కొంది. వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 43శాతం, 5శాతం మాత్రమే ఇస్తున్నాయి. 2010-11 నాటికి సహకార బ్యాంకుల రుణవాటా 16శాతానికి పడిపోయింది. వాణిజ్యబ్యాంకులు గ్రామీణ బ్యాంకుల వాటా 74 శాతానికి, 10శాతానికి పెరిగింది. ఒక్కో రైతుకు రుణం ఇవ్వాలంటే చాలా పెద్దఎత్తున యంత్రాంగం వుండాలని బ్యాంకు వర్గాల అభిప్రాయం. గ్రామాలలో బ్యాంకులకు అంత స్థాయి ఏర్పాట్లు లేవు. సహకార బ్యాంకులకు ఆ సదుపాయం ఉండేదని మెహరోత్రా పేర్కొన్నారు. దాదాపు 1,00,000 రిటైల్ కేంద్రాలు వుండేవని తెలిపారు. అవి అంతరించిపోవటం చిన్న, సన్నకారు రైతుల వ్యవస్థీకృత ఆర్థికసహకార అవకాశాల్ని దెబ్బతీసింది. గ్రామాలలో చిన్నచిన్న శాఖలను ఏర్పాటు చేసి ప్రతి వారం ఒకసారి బ్యాంకు ఉద్యోగి వచ్చి రుణాలిచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఆర్థిక శాఖ చెబుతోంది.

## అన్నిటికన్నా పెద్దసమస్య రైతుకు ధర లభించకపోవటం

చిన్న, సన్నకారు రైతులను చేరుకోవటానికి, వారికి రుణసదుపాయం ఇవ్వటానికి ఈ ఏర్పాటు ఉపయోగపడవచ్చు. కానీ అన్నిటినీ మించిన అతిపెద్ద సవాలు- వ్యవసాయం లాభసాటి కాకపోవటం, రైతులకు న్యాయమైన ధర లభించకపోవటం. వ్యవసాయరంగ రుణాలు పక్కకు మళ్లటం, పెట్టుబడులకు తగ్గ ఫలితాలు రాకపోవటం వీటన్నిటికీ ప్రధాన కారణం- రైతుకు సరైన ధర రాకపోవటం, అందుకు తగ్గ ఏర్పాట్లు లేకపోవటమే. రైతులకు వారు పండించిన పంటకు సరైన ధర లభించే దిశగా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయనంతవరకూ సంక్షోభం కొనసాగుతూనే ఉంటుంది. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి, భూసారం క్షీణించిపోతోంది, కార్మిక ఖర్చులు, పెట్టుబడి వ్యయం పెరిగిపోతోంది... ఈ పరిస్థితుల్ని తట్టుకుని వ్యవసాయరంగం నిలబడాలంటే రైతులకు న్యాయమైన ధర లభించాలి. అందుకు పారిశ్రామికరంగంలాగే వ్యవసాయరంగాన్ని ఆంక్షల నుంచి విముక్తి చేసే సంస్కరణల్ని తీసుకురావటం తక్షణావసరం.

రాజస్థాన్‌కి చెందిన ఒక అభ్యుదయ రైతు అన్నట్టు... రైతుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలితప్ప తమకేమీ సంబంధం లేదన్నట్టు పట్టణ ప్రాంత ప్రజానీకం అనుకుంటున్నారు. తమకు ధరలు పెరిగినప్పుడు మాత్రమే వారికి వ్యవసాయం గుర్తుకొస్తుంది. పల్లెలంటే ఒక రొమాంటిసిజం తప్ప వారికి అక్కడి జీవితం పట్ల, వ్యవసాయాధారిత ఆర్థికవ్యవస్థ పట్ల అవగాహన కొరవడింది. పట్టణ ప్రాంతాలలో ఉండే మీడియా ధోరణి కూడా అలాగే వుంటోంది. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. వ్యవసాయదారులంతా తమ పిల్లల్ని పట్టణాలలో లభిస్తున్న అనేకరెట్ల మెరుగైన ఆదాయం కోసం పంపిస్తుంటే, ఆహారకొరత, వలసలు సహా అనేకరకాల ప్రమాదాలు పొంచి వున్నాయని గ్రహించాల్సి వుంది. "మనం ఒక అగ్నిపర్వతం మీద కూర్చున్నాం అని గుర్తించండి. అది ఏ క్షణాన్నయినా బద్దలవ్వచ్చు. ఎంత త్వరగా మేలుకొని అంత త్వరగా వ్యవసాయరంగాన్ని సంస్కరించుకుంటే మనకు, మన దేశభవిష్యత్తుకు అంత మంచిది" అని ఆ రైతు హెచ్చరించారు.

**(టైమ్స్ గ్రూప్‌కు చెందిన ఎం. రాజశేఖర్ ఇటీవల ఆంగ్లంలో రాసిన ఓ కాలమ్ ఆధారంగా పైవ్యాసం రాశారు. రైతులకు లాభసాటి ధర వచ్చేలా వ్యవసాయాన్ని సంస్కరించాలని, అందులో భాగంగా ప్రభుత్వ సంకెళ్ల నుంచి విముక్తి చేయాలని, వ్యవసాయరంగంలోకి విదేశీ/స్వదేశీ పెట్టుబడులను అనుమతించాలని వ్యవసాయంపై మునుపెన్నడూలేని నూతన విధానాలతో రాష్ట్ర, జాతీయస్థాయిలో పోరాడుతున్న లోక్‌సత్తా పార్టీ, స్వతంత్ర రైతుసంఘాల వాదనలను మరింత మెరుగ్గా అర్థం చేసుకోవటానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఈ వ్యాసాన్ని అందిస్తున్నాం)** ◆

## చిల్లర వర్తకంలో విదేశీపెట్టుబడులు అవసరమే

# ఈ పెట్టుబడులతో రైతులకే మేలు

**భారతదేశంలో చిల్లర వర్తకంలో విదేశీపెట్టుబడులు అనుమతించాలని భారత ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దేశంలో వచ్చిన విమర్శల వెల్లువకు తట్టుకోలేక మళ్ళీ వెనక్కి తీసుకుంది. ఈ పెట్టుబడులు రైతులకు మేలు చేస్తాయని ఈ విషయంలో కొందరు చేస్తున్న రైతు వ్యతిరేక వాదనను సరియైనవి కాదని రైతు సంఘాల నేత పెద్దిరెడ్డి చెంగల్‌రెడ్డి రాసిన వ్యాసం.....**

మల్టీ – బ్రాండ్ రిటైల్‌లో ఎఫ్‌డిఐను నిలుపు... చేసిన నాటి నుంచి, రిటైల్‌లో ఎఫ్‌డిఐకి మద్దతుగా రైతులు ముందుకు వస్తున్నప్పటినుంచి, చిల్లర వర్తకులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వమే కావాలని కొందరు రైతులను ఉసికొల్పుతోందన్న వదంతులు మొదలయ్యాయి. అయితే ఇది ఎంత మాత్రం నిజం కాదు. ఒక రైతు నాయకుడిగా నేను ఏ రకంగానూ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించను. మధ్యదళారులు, కిరాణా వ్యాపారుల పట్ల రైతుల ఫిర్యాదు తరతరాలుగా సాగుతూ వస్తోంది. ఎందుకంటే అంతకాలంగా రైతులు దోపిడీకి గురవుతున్నారు. కిరాణా వ్యాపారులకు ఎదురు తిరగటాన్ని ప్రభుత్వంతో చేతులు కలపటమని ఎలా అనగలుగుతారు? వ్యాపారులు, మధ్యదళారులు, కమీషన్ ఏజెంట్లు రైతులను దోచుకుని, వినియోగదారుల నుంచి అన్యాయమైన ధరలను వసూలు చేస్తున్నారన్న నిజాన్ని ఎవరైనా కాదనగలరా?

చివరికి అఖిల భారత్ ఫుడ్ ప్రాఫెసర్ల అసోసియేషన్ (ఎఐఎఫ్‌పిఎ) కూడా మల్టీ–బ్రాండ్ రిటైల్ ఎఫ్‌డిఐని సమర్థిస్తోందని నివేదికలు సూచిస్తున్నాయి. ఆధునిక కోల్డ్ చైన్లను ప్రవేశపెట్టడం ద్వారా తాను అందించే లాభాల కోసమే ఎఫ్‌డిఐని అసోసియేషన్ సమర్థిస్తుందడటం సుస్పష్టం, ఎఐఎఫ్‌సిఎ కూడా ప్రభుత్వంతో కలిసి కుట్ర పన్నిందంటారు? ఆ వాస్తవాలను ఏ విషయన్నైనా నిరూపించేందుకు లేదా కాదని ధ్రువీకరించేందుకు గణాంకాలను ఉపయోగించవచ్చునని లోకోక్తి. అందువలన, ఆధునిక కార్యాలయాల్లో ఉండే ఎయిర్–కండిషన్డ్ గదులలో ఉంచి బయటకు వచ్చి, భారతీయ రైతుల కళతప్పిన పొలాలకు వచ్చి చూస్తే మనసును కలిచివేసే వాస్తవాలు ఏమిటో తెలుస్తాయి.

వాస్తవాలేమిటో స్వయంగా తెలియని భారతదేశానికి చెందిన, ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు రిటైల్ రంగంలో

> **కొత్త వ్యవస్థ లేదా సాంకేతిక పరిజ్ఞానాలు ఎల్లప్పుడూ తమతోపాటు ఎన్నో భయాందోళనలను తీసుకుని వస్తాయి. రాజకీయ పార్టీలు, పట్టణాల్లో ఉండే మేధావి వర్గాలు, వాటితో సంబంధంలేని మేధావి విమర్శకులు, మల్టీ-బ్రాండ్‌లో ఎఫ్‌డిఐని వేరు వేరు కారణాల రీత్యా వ్యతిరేకిస్తున్నారు. ఈ కారణాలకు, భారతదేశపు పొలాల్లో ఉన్న వాస్తవాలకు పొంతన లేదు.**

ఎఫ్‌డిఐకి వ్యతిరేకంగా, విదేశాలను ఉదాహరణగా పేర్కొంటూ, ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారు. అటువంటి ఉదాహరణలు సబబైనవి కాదు. ఎందుకంటే, భారతదేశంలో వాస్తవాలకు పాశ్చాత్య దేశాల వాస్తవాలకు ఎంతో వ్యత్యాసం ఉన్నది. ప్రపంచంలో మరోచోట లేని విధంగా భారతీయ రైతులు బలమైన సవాళ్ళను ఎదుర్కొంటున్నారని వ్యవసాయేతర నిపుణులు మర్చిపోతున్నారు. 1995 సంవత్సరంలో 2,50,000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న దేశం ఏది? ప్రతి 12 గంటలకు ఒకసారి రైతు ఆత్మహత్య చేసుకునే దేశం ఏది? జర్నలిస్ట్ పి. సాయినాథ్ ఇలా అన్నారు – మానవ చరిత్రలోనే అత్యధికంగా నమోదైన ఆత్మహత్యల రేట్ ఇది! రిటైల్ రంగంలో ఎఫ్‌డిఐని వ్యతిరేకించేవారు దీనిని ఎందుకు పరిగణనలోకి తీసుకోరు? దశాబ్దాలుగా ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఈ వృత్తిలో ఉన్న రైతులకు తమకు బాగా లబ్దిని కలిగించేదాని కోసం నిలిచిపోరాడే హక్కు లేదంటారా? ఆత్మహత్య చేసుకోవటం కన్నా, ఇక సంకెళ్ళు తెంచుకోవాలని చాలా మంది రైతులు నిశ్చయించుకున్నారు. అందువల్లనే రిటైల్ ఎఫ్‌డిఐని సమర్ధిస్తున్న రైతులు, దానిని త్వరగా ఆమోదించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

ప్రపంచంలోని ఏ దేశంలో – అధిక దిగుబడి అంటే తక్కువ

లాభాలని, మరిన్ని రైతు ఆత్మహత్యలని అర్థం ఉన్నదో. చెప్పండి? భారతదేశం! మరి ఆ సంబంధంలేని నిపుణులు, ఆధునిక రిటైలర్లు భారతీయ రైతులను నాశనం చేస్తారని ఇతర దేశాలను ఉదాహరణలుగా చేసి ఎలా చూపగలుగుతారు? చిల్లర వర్తకులు, మధ్యదళారులు, మండీ సభ్యసమూహం మధ్య ఉన్న దుస్సంబంధాలు ఇప్పటికే భారతీయ రైతులను నాశనం చేశాయి. సర్వనాశనమైపోయిన ఇక సమూహం, తమ బానిస సంకెళ్ళను తెంచుకునేందుకు కొన్ని కొత్త సంస్కారాలను ఎంచుకుంటే వారు మరింత నాశనం కాకుండా ఉండగలుగుతారు.



**పెద్దిరెడ్డి చెంగల్ రెడ్డి**

రచయిత కన్సార్టియమ్ ఆఫ్ ఇండియన్ ఫార్మర్స్ అసోసియేషన్ (సిఐఎఫ్ఎ)కి ఉన్నత కార్యదర్శి

రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదంటే, ఆంధ్రప్రదేశ్‌లో వరి సాగుచేసే రైతులు, తమ వరి పంటకు తగిన ధర లభించని కారణంగా, ఒక సంవత్సరం పంట పండించకుండా క్రాప్ హాలిడే ప్రకటించారు. భారతదేశపు అసమర్థ వ్యవసాయ విధానానికి ఫలితాలే, రైతుల ఆత్మహత్యలు, క్రాప్ హాలిడేలు. ఈ వ్యవస్థ వ్యవసాయాన్ని ప్రతిఫలాలందించకుండా ఉండేట్లు చేసింది. ఈ వ్యవస్థను సంస్కరించి, వస్త్రకాళం పట్టేందుకు ఉత్తమమైన మార్గం, కనీసం 50 శాతం విదేశీ నిధులను బ్యాక్-ఎండ్ మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలనే షరతు మీద ఎఫ్‌డిఐకి ప్రవేశాన్ని కల్పించటం, వ్యవస్థీకృత రిటైల్‌ను అనుమతించటం.

ప్రస్తుత అసమర్థ వ్యవస్థ ఇలాగే కొనసాగించేందుకు గొంతెత్తి ఎఫ్‌డిఐని వ్యతిరేకిస్తున్న ఐదుకోట్ల మంది కిరాణా వ్యాపారులకు ఇందులో స్వార్థం, స్వలాభం ఉన్నాయి. కాగా, అసహాయంగా చూస్తున్న రైతులు, నిస్సహాయులైన వినియోగదారులు వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నారు. అయితే, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న 600 మిలియన్ల గ్రామీణులు, 1,200 మిలియన్ల మంది వినియోగదారులు, తమ అన్యాయమైన ఏకచత్రాధిపత్యాన్ని అరాచకమైన మండీ వ్యవస్థను కొనసాగించేందుకు గొంతు చించుకుని అరుస్తున్న 50 మిలియన్ల వ్యాపారులకు బలి కావటంలో అర్థం లేదు. సమాజంలోని ఇతర వర్గాలు, రిటైల్‌లో ఎఫ్‌డిఐని వ్యతిరేకించటానికి కారణం – స్వార్థబుద్ధితో కొందరు అపోహలను వ్యాపింపజేస్తుండటం. దిగుబడిని వినియోగదారుల వద్దకు చేర్చేందుకు ధరలను పెంచేయుటం తప్ప ఎటువంటి ప్రయోజనం కలిగించని ఆవాంఛిత మధ్యదళారులను నిర్మూలించే ఫార్మ్-టు- ఫోర్క్ మోడల్‌ను ఏర్పాటు చేసేందుకు సహాయపడగలదని అన్ని వర్గాలు అర్థం చేసుకుంటే రిటైల్‌లో ఎఫ్‌డిఐకి బాగా మద్దతు లభించగలదు.

ఎఫ్‌డిఐ సమర్థిత వ్యవస్థాగత రిటైల్‌కు అనుమతి లభించినట్లయితే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ సాగు, కోతలు, నిల్వరవాణా పద్ధతులు క్రమంగా ఈ వ్యవస్థలో అంతర్భాగాలు అవుతాయి. రైతులకు మెరుగైన ధరలు లభించడంతో, వారు నిలదొక్కుకుని, ఉత్పాదక బృందాలను ఏర్పాటు చేసుకోగలుగుతారు. దీనివలన భవిష్యత్ లావాదేవీలు, కాంట్రాక్ట్ వ్యవసాయ వెంచర్‌లలో మెరుగైన లావాదేవీ శక్తి వారికి కలుగుతుంది. ఆరంభంలో, ఉత్పాదక బృందాలు తమ ఉత్పత్తులను నాణ్యతానుసారంగా వర్గీకరించగలుగుతాయి. ఆ తర్వాత దిగుబడిని రిటైలర్లకు ప్రత్యక్షంగా సరఫరా చేయటం జరుగుతుంది. ఉత్పత్తిదారులు, రిటైలర్లు కాంట్రాక్టు వ్యవసాయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నప్పుడు, అది ఇరువురికీ లాభం కలిగిస్తుంది. ఇందువలన రైతులకు ముందుగా నిర్ధారించిన ధరలకు ఉత్పత్తిని విక్రయించే సౌకర్యం లభిస్తుంది. ఈ ధరలు ప్రస్తుతం మధ్యదళారులు తమ ఇష్టం వచ్చినట్లు నిర్ధారించే స్వల్ప మండీ ధరల కన్నా ఎక్కువగా ఉంటాయి. నిర్దుష్ట నాణ్యతా ప్రమాణాలతో కూడిన తాజా ఉత్పత్తుల నిరంతర సరఫరాను రిటైలర్లు అందుకుంటూ ఉండగలుగుతారు. ఇక వినియోగ

దారుల విషయానికి వస్తే, స్థిరమైన సరఫరాల కారణంగా తాజా దిగుబడులను సబబైన, స్థిరమైన ధరలకు కొనుగోలు చేసే లాభం కలుగుతుంది. సరుకు దాచి కావాలని సృష్టించే కృత్రిమ కొరత గతస్మృతిగా మారుతుంది. ధరల్లో అక్కరలేని పెరుగుదలకు కూడా అదే గతి పడుతుంది.

ప్రస్తుతం ఉన్న మండీ వ్యవస్థలో వలె కాక భారతీయ, విదేశీ రిటైలర్ల మధ్య పోటీ వలన, కొందరు రైతులు, ఇతర ఉత్పత్తిదారులకు సబబైన ధర లభిస్తుంది. అయితే, తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేసేవారు లేదా పుకార్లను పుట్టించేందుకు ప్రయత్నించేవారు రిటైల్‌లో ఎఫ్‌డిఐని ఏదో ఒక మార్గంలో అడ్డుకునేందుకు ప్రయత్నిస్తారు కనుక ఇది అంత సులభంగా సాధ్యం కాదు. ఏదైనా కొత్త వ్యవస్థ లేదా సాంకేతిక పరిజ్ఞానానికి, పాత సాంప్రదాయాలకు రక్షకులమని చెప్పుకునేవారు, స్వార్థప్రయోజనాల కోసం పాలుపడేవారు అడ్డుకోవటం కొత్తేమీ కాదు. హరితవిప్లవం దిశలో భారతదేశం పటిష్ఠమైన చర్యలకు తీసుకుంటున్నప్పుడు, చాలా మంది నిరాశావాదులు, హైబ్రిడ్ పంటలు భారతీయ వ్యవసాయాన్ని ధ్వంసం చేస్తాయన్నారు. తద్భిన్నంగా, జాతి ఆహారం విషయంలో స్వయంసమృద్ధం అయింది. భారతీయ బ్యాంకులు తమ కార్యకలాపాలను కంప్యూటరైజ్ చేస్తున్నప్పుడు, ఉద్యోగాలు కోల్పోతామని భయపడిన పనివారు సమ్మెకు దిగారు. అయితే, అందుకు భిన్నంగా జరిగింది. ఏ బ్యాంకు ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోలేదు- పైగా, కంప్యూటర్లు వారి పనిని సులభం చేసి, వారి రోజువారీ కార్యకలాపాలను వేగవంతం చేశాయి. ఒక శతాబ్దం ముందు మొదటిసారి కార్లను ప్రవేశపెట్టినప్పుడు, ఈ వేగంగా ముందు, మొదటిసారి కార్లను ప్రవేశపెట్టినప్పుడు, ఈ వేగంగా పరిగెత్తే భయంకరమైన యంత్రాల కింద పడి బోలెడంత మంది మరణిస్తారని భయపడ్డారు. 5,000 సంవత్సరాలకు పూర్వం మనిషి అడవి గుర్రాలను మచ్చిక చేసుకుని వాటిపై సవారు చేస్తూ దుమ్ముధూళితో కూడిన మార్గాలను దాటినప్పుడు కూడా మనిషి ఇలాగే భయపడి ఉంటాడు.

రిటైల్‌లో ఎఫ్‌డిఐ కారణంగా కిరాణా వ్యాపారులు తుడిచి పెట్టుకుపోతారన్న భయాందోళనలు అర్థరహితం, కల్పన. పట్టణ ప్రాంతాలలోనూ, పల్లె ప్రాంతాలలోనూ కూడా చిన్న వ్యాపారులు భారతదేశంలో ప్రతి మూలా ఉన్నారు. పొరుగున ఉండడం వలన, నెలసరి అప్పులు ఇవ్వటం వలన కలిగే ఆ సౌకర్యానికి మైళ్ళ దూరంలో నెలకొని ఉండే పెద్ద పెద్ద ఆధునిక రిటైలర్లకు పొంతన లేదు. హఠాత్తుగా సబ్బు అయిపోయిందని గమనించో చక్కెర నిండుకుందని చూసో లేక టూత్‌పేస్టు ట్యూబు ఖాళీ అయిందని గమనించుకునే ఎవ్వరూ పెద్ద రిటైల్ స్టోర్‌కు పరుగు పెట్టారు. అలా రోజువారీ జరిపే సౌకర్యవంతమైన కొనుగోళ్ళ కోసం కష్టమర్లు తమకు సమీపంలో ఉన్న చిన్న దుకాణాలకే వెడతారు. ఇది ఎన్నటికీ మార్పులేని దినచర్య.

కొత్త వ్యవస్థ లేదా సాంకేతిక పరిజ్ఞానాలు ఎల్లప్పుడు తమతోపాటు ఎన్నో భయాందోళలను తీసుకుని వస్తాయి. రాజకీయ పార్టీలు పట్టణాల్లో ఉండే మేధావి వర్గాలు, వాటితో సంబంధం లేని మేధావి విమర్శకులు, మల్టీ బ్రాండ్‌లో ఎఫ్‌డిఐని వేరు వేరు కారణాల రీత్యా వ్యతిరేకిస్తున్నారు. అయితే ఈ కారణాలకు భారతదేశపు పొలాల్లో ఉన్న వాస్తవాలకు పొంతన లేదు, భారతదేశపు పొలాలలో రైతుల ఆత్మహత్యలు నిత్యసత్యాలు. పంటల సెలవు సంవత్సరాలు (క్రాప్ హాలిడేస్) కోరలు చాచుకుని ఎదురుచూస్తున్న కొత్త విపత్తు. ఆహార భద్రత బిల్లును యుపిఎ ప్రభుత్వం సాకారం చేయాలని ఒక వంక కృషి చేస్తుండగా, రైతు సమాజానికి తగిన ప్రతిఫలం లభిస్తే తప్ప ఆహారభద్రత సాధ్యం కాదని మనం గుర్తించాలి. అసమర్థమైన ఈ మండీ వ్యవస్థను ఇలాగే కొనసాగనిస్తే, ఆహార పదార్థాల ధరల పెరుగుదల మన జీవితంలో అభిన్న అంగమైపోతుందని మనం గమనించాలి.

అందువలన, మార్పును వ్యతిరేకించి, భవిష్యత్తును గురించి అహేతుకంగా భయపడేవారు చూపే భయానికి మనం ఎందుకు లొంగి ఉండిపోవాలి. స్వార్థ ప్రయోజనాలను, అంతర్గతంగా ఉన్న భయాందోళనలను అధిగమించి, మల్టీ-బ్రాండ్ రిటైల్‌లో ఎఫ్‌డిఐని అనుమతించటం ద్వారా భారత వ్యవసాయాన్ని సంస్కరించవలసిన సమయం ఆసన్నమైంది. ఉత్పత్తి సేకరణ, పంపిణీ కోసం ఒక సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేసినట్లయితే, రైతుల ఆత్మహత్యలు, క్రాప్ హాలిడేలు, మెల్లగానే అయినా వార్తల్లో ముఖ్యాంశాలు కావటం తప్పనిసరిగా ఆగుతుంది. అప్పుడే ఆహార భద్రత, ఆహార పదార్థాల ధరలు తగ్గటం భారతదేశంలో నిజమవుతాయి. ◆

# వ్యవసాయ ఉత్పత్తులకు లాభసాటి ధరల కోసం రైతుల ఐక్యఉద్యమాలే మార్గం

డా॥ పి. భాస్కరరావు
కార్యదర్శి, స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య

- పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక రైతన్న ఆక్రనాదాలు
- పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- రైతులకు మిగిలింది అప్పులు, ఆత్మహత్యలు

ఈ రోజు రాష్ట్రంలో రైతులు కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది. కొన్ని శతాబ్దాలుగా తమ తాతలు, తండ్రుల నుండి వచ్చిన వ్యవసాయాన్ని వదలలేక వేరే పనులు చేయడానికి కావలసిన నైపుణ్యాలు లేక తప్పని పరిస్థితిలో వ్యవసాయంపై ఆధారపడ్డవారిని దేశానికి కావలసినంత ఆహారపంటలు వాణిజ్యపంటలు పండిస్తున్న వారిని బలిపశువులు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఇక ఎంతమాత్రం రైతన్నలు సహించకూడదు.

వ్యవసాయమంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి బిడ్డ కనుకనే దిక్కులేని అనాధగా మారింది. కేంద్ర ప్రభుత్వం 1.వ్యవసాయ పంటలకు అశాస్త్రీయంగా మద్దతు ధర ప్రకటిస్తుంది. 2. రాష్ట్రానికి కావలసిన ఎరువులు సరఫరా చేయదు. 3. ట్రాక్టర్లకు అవసరమయిన డీజిల్ రేట్లు విపరీతంగా పెంచుతుంది. 4. పండిన పంటలను నిల్వ చేయటానికి కావలసిన గోడౌన్లను ఏర్పాటు చేయదు. 5. ఎరువులు, ఆహార ధాన్యాల రవాణాకు కావలసిన రైలు రవాణా ర్యాక్‌లు అందించదు. 6. తాము ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయటానికి ఎఫ్‌సిఐ, సిసిఐ టుబాకో బోర్డు మొదలయిన వాటిని రంగంలోనికి దించదు. 7. వ్యవసాయదారులకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందించటానికి కావలసిన పరిశోధనలు జరిగే ఏర్పాటు చేయదు. 8 ఎరువులకు ఇస్తున్న సబ్సిడీని తగ్గిస్తూ రైతన్నల నడ్డి విరుస్తుంది. 9. రైతులకు బ్యాంకుల ద్వారా కావలసినంత రుణాల ఏర్పాటు చేయదు. 10. రైతులు పండించిన పంటలు దేశ అవసరాలకు మించి ఉన్నప్పుడు కూడా ఎగుమతులకు అవకాశం ఇవ్వదు. 11. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు విధించదు. 12. పంటల భీమా పథకం సరిగా అమలు చేయదు. 13. యాంత్రీకరణ ప్రోత్సహించడానికి ట్రాక్టర్లు, నాటు, కోత యంత్రాలపై పన్నులు తగ్గించడం. 14. ఆగ్రోప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనకు సరియైన ప్రోత్సాహం లభించదు.

కేంద్ర వ్యవసాయ మంత్రి వ్యవసాయ ఉత్పత్తులు అయిన కాటన్, పంచదార, బియ్యం, పాల ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేయాలంటారు. మరి ఎగుమతుల శాఖామంత్రి ఎగుమతులు చేయవద్దు అంటూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారు. కేంద్ర ప్రజాపంపిణీ శాఖామాత్యులు దేశంలో ఆహారధాన్యాల కొరత వున్నదని, ఆహార భద్రత పథకానికి కావలసినంత వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి పెంచాలి అంటారు. మరొకపక్క గోడౌన్లలో బియ్యం, గోధుమలు ముక్కి తినటానికి పనికిరాకుండా వున్నాయి. సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని గోడౌన్లలో వున్న ఆహార ధాన్యాలను నిరుపేదలకు పంచవలసిందిగా ఆదేశాలిస్తుంది. అంతేకాకుండా రైతుల వద్ద కొన్ని లక్షల టన్నుల ధాన్యం, కొన్ని వేల టన్నుల పత్తి, పసుపు, ఉల్లిగడ్డలు, పోగాకు మొదలైన వాటిని కొనే నాధుడు లేక రైతులు కన్నీరు కారుస్తుంటే పట్టించుకునే నాధుడు లేడు.

పై చర్యలను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయంపై సరియైన అవగాహన కాని, ఆర్థిక విధానం కాని లేదని తెలుస్తుంది.

మన రాష్ట్ర ప్రభుత్వం పనితీరు చూస్తే ఏడవాలో, జాలిపడాలో తెలియని పరిస్థితి. గత ఎనిమిది సంవత్సరాలుగా అధికారంలో వున్న ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం... కొన్ని కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేసాం... కనుక మాది రైతన్నల ప్రభుత్వం అని తమకు తాము పోగుడుకుంటారు. కాని గత మూడు సంవత్సరాలుగా ధాన్యం ధరలు పడిపోయి కనీస మద్దతు ధరకు కొనే ఏర్పాటు జరగలేదు. డా॥ జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య, రాజకీయ పార్టీల వత్తిడితో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి మార్చి 2012 నాటికి 20 లక్షల టన్నుల సామర్థ్యం గల గోడౌన్లు కట్టిస్తామని పంజాబ్, చత్తీస్‌ఘడ్ తరహాలో రైతుల వద్ద నుంచి ఆహార ధాన్యలు సేకరిస్తామని, ఐకెపి కేంద్రాల ద్వారా రైతు వద్ద వున్న చివరి గింజ వరకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొంటామని వాగ్దానం చేసి ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయని దుస్థితి.

మరోపక్క వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గత సంవత్సరంతో పోలిస్తే 20 నుండి 30శాతం వరకు తగ్గినవి. ఎరువుల ధరలు పోలిస్తే 200 నుండి 300 శాతం పెరిగినవి. డీజిల్ 20 శాతం, కూలీ రేట్లు 75 నుండి 100 శాతం పెరిగినట్లు తెలుస్తుంది. రాష్ట్ర పాలకులు గాని, అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఒక్క గుంటూరు జిల్లాలో 3500 నుండి 4000 కోట్లు రైతులు నష్టపోయినట్లుగా, సుమారు 50 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా తెలుస్తుంది.

వ్యవసాయదారుల పంటలకు ధరలు రాకుండా వున్న పరిస్థితులలో అగ్నిలో ఆజ్యంపోసే విధంగా రైల్వేశాఖ ఎఫ్‌సిఐ నిర్లక్ష్యధోరణితో బియ్యం ధరలు మరింత పడిపోయే అవకాశం వుంది. రాష్ట్రంలో 858 మండలాల్లో కరువు పరిస్థితుల వల్ల అన్ని పంటల దిగుబడులు తగ్గినవి. ముఖ్యంగా గత సంవత్సరం రబీలో ధాన్యం ఉత్పత్తి సుమారు వందలక్షల టన్నులు పండితే ఈ సంవత్సరం రబీలో సుమారు 63 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయింది. ఉత్పత్తి తగ్గినప్పుడు ధర ఎక్కువగా రావలసివుండగా రాష్ట్రప్రభుత్వం ఎఫ్‌సిఐ రైల్వేశాఖల బాధ్యతారాహిత్యం వలన ధాన్యం రైతులకు కనీస మద్దతు ధర కూడా దక్కే పరిస్థితి లేకుండా పోయింది. రాష్ట్ర గోదాములలో పేరుకుపోయిన బియ్యం నిల్వలు ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు అవసరమయిన గూడ్స్ రైళ్ళను రైల్వేశాఖ కేటాయించనందున గోదాముల నిండా బియ్యం నిల్వలు పేరుకుపోవడంతో భారత ఆహార సంస్థ కొత్తగా బియ్యం సేకరణను నత్తనడకగా సాగిస్తుంది. ఎఫ్‌సిఐ బియ్యం సేకరించకుంటే తాము ఏమి చేయాలంటూ రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోళ్లను నిలిపివేసి కనీస మద్దతు ధర రాకుండా చూస్తున్నారు. మరోవంక గత సంవత్సరంతో పోలిస్తే కరువు మండలాల్లో వర్షాభావంచేత పత్తి దిగుబడులు తగ్గినప్పటికీ గత సంవత్సరం కంటే ఎక్కువ ధర రావలసినది రాకపోగా సగానికి సగం రేటుకు రైతులు అమ్ముకుంటున్న విచిత్రమైన పరిస్థితి. రైతుల వద్ద నుండి పత్తి కొనవలసిన సిసిఐ కారణం లేకుండా చేతులు ఎత్తేసింది. అదే మహారాష్ట్రలో శరత్‌పవార్ వత్తిడితో 4వేల నుండి 5 వేల వరకు ధర చెల్లించి పత్తి కొంటున్నట్లు సమాచారం. పసుపు రైతులు తమ పంటను గత సంవత్సరంలో 12 నుంచి 16 వేల వరకు అమ్ముకుంటే ఈ సంవత్సరం 3 వేల నుండి 4 వేలకు కొనే నాథుడు లేడు. రైతు సంఘాల వత్తిడితో మార్కెట్లో రంగప్రవేశం చేసిన మార్క్‌ఫెడ్ కొన్ని వందల క్వింటాల్సు కూడా కొన్న దాఖలాలు లేవు. మిర్చి, పొగాకు మరియు ఇతర పంటలకు కూడా దళారులు రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తున్నారు.

ఒకపక్క కేంద్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వుంటే మరోవైపు మన రాష్ట్రముఖ్యమంత్రి, మంత్రులు నిర్లక్ష్యంగా రాజకీయాలలో మునిగితేలుతూ అసమర్ధపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి నడిపించారు. రాష్ట్ర అధికారులు తమ బాధ్యతను విస్మరించి పరిపాలన స్తంభింపజేశారు. సామాన్యరైతులు తమను ఆదుకునే నాధుడు లేడని వాపోతున్నారు.

కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వ్యవసాయ విధానం వలనే వ్యవసాయ ఖర్చులు పెరుగుతూ వుంటే అశాస్త్రీయ విధానం ద్వారా పంటలకు ధరలు నిర్ణయం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ నుండి 33 మంది ఎంపీలు కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎన్నికైతే వారిలో సుమారు 25 మంది ఎంపీలు తాము రైతులమని రైతు కుటుంబాల నుంచి వచ్చామని రైతుల శ్రేయస్సే తమ లక్ష్యమని గొప్పలు చెబుతారు. కాని కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఒక్కరూ నోరు మెదపరు. వారు తమ వ్యాపార ప్రయెజనాలు, స్వంత లాభాలు చూసుకుంటున్నారు తప్ప రైతుల ప్రయోజనాలు వారికి పట్టవు.

ప్రస్తుత పరిస్థితిలో రైతులు వాస్తవాలను గమనించి తమ స్వంత ప్రయోజనాల కోసం వ్యవసాయాన్ని లాభసాటి చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద వత్తిడి తెచ్చి "స్వామినాధన్ కమీషన్ నివేదికను అమలుకు, రైతులు తాము పండించిన పంట స్వేచ్ఛగా రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఇతర దేశాలలో గాని లాభసాటికి అమ్ముకొనే సరళీకృత వ్యవసాయ విధానాన్ని అమలు కోసం ప్రయత్నం జరగాలి". 60 సంవత్సరాలుగా రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలను ఆచరించిన ప్రభుత్వం రైతులకు మేలు చేసే నూతన వ్యవసాయ విధానం అమలుచేస్తుందంటే పొరపాటే. అందుకోసం ఒకే ఒక్క మార్గం "పంటలకు, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా పంటలు వేరైనా రైతులంతా ఒక్కటే, పంటలకు మద్దతు ధర కాదు లాభసాటి ధర కావాలి" అనే నినాదంతో రైతులంతా ఐక్యం కావలసిన అవసరం ఉంది. అందుకు గ్రామాలలో, మండలాలలో, జిల్లాలలో పార్టీలకు పంటలకు అతీతంగా రైతు సంఘాలు ఏర్పాటు జరిగి ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొచ్చే ఉద్యమాలే పరిష్కారం. ◆

# ప్రజోపయోగ ప్రాజెక్టులకే భూ సేకరణ జరపాలి

## పరిశ్రమలకు భూ సేకరణ జరపకూడదు

### ప్రభుత్వానికి పార్లమెంటు స్థాయీసంఘం సిఫార్సు

ప్రభుత్వాలు భూసేకరణ చేసి పెడితే.. వాటిని నిర్దేశించిన లక్ష్యాలను కాకుండా.. ఇతరత్రా స్వప్రయోజనాలకు వినియోగిస్తున్న పరిశ్రమలు, సంస్థలకు ముక్కుతాడు వేసే సిఫార్సు ఇది. సాగునీటి ప్రాజెక్టులు, బహుళోపయోగ జలాశయాలు, రోడ్లు, రైలు మార్గాలు, పాఠశాలలు, ఆసుపత్రులకు తప్ప మిగతా వేటికీ ప్రభుత్వాలు భూ సేకరణ చేపట్టకూడదని గ్రామీణాభివృద్ధి వ్యవహారాల పార్లమెంటు స్థాయీ సంఘం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుచేసింది. ప్రైవేటు కంపెనీలు, పరిశ్రమలు, ఇతర వాణిజ్యపరమైన లాభదాయక ప్రయోజనాలకోసం భూసేకరణ చేపట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు మానుకోవాలని సూచించింది. 'భూసేకరణ-సహాయ-పునరావాసం బిల్లు-2011'ను అధ్యయనం చేసిన స్థాయీ సంఘం భారీ సవరణలు సూచించింది. పరిశ్రమలకు భూమితో పాటు కార్మికులు, మూలధనం కూడా ముఖ్యమేనని, మూలధనం, కార్మికుల్ని ప్రభుత్వాలు సమకూర్చనప్పుడు భూమి ఎందుకు సేకరించి ఇవ్వాలని స్థాయీసంఘం సందేహం వ్యక్తంచేసింది. ప్రైవేటు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య సంస్థలకే కాదు ప్రభుత్వ రంగ సంస్థలకూ ప్రభుత్వం తరుపున భూసేకరణ చేపట్టకూడదని స్పష్టం చేసింది. ప్రభుత్వ వ్యయంతో చేపట్టే రోడ్లు, రైలు మార్గాలు (లీనియర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) సాగునీరు. బహుళోపయోగ జలాశయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీరు, పారిశుద్ధ్య ప్రాజెక్టులను మాత్రమే ప్రజోపయోగ ప్రాజెక్టులుగా గుర్తించాలని స్పష్టంచేసింది. 'ప్రజోపయోగం' అనే పదాన్ని నిర్వచించే విచక్షణాధికారాన్ని కార్యనిర్వాహక వర్గం చేతుల్లో పెట్టకూడదని స్పష్టంచేసింది.

భూములు కోల్పోయిన వారందరికి తగిన పరిహారం, పునరావాసం కల్పించాలి, భూములు కోల్పోయిన వారికి గ్రామాల్లో మార్కెట్ ధరకు నాలుగు రెట్లు, మున్సిపాలిటీల్లో రెండురెట్లు అధికంగా పరిహారం కల్పించాలన్న బిల్లులోని అంశాలతో స్థాయీసంఘం విభేదించింది. వాస్తవ ధరకంటే మార్కెట్ ధర చాలా తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఈ ధరల నిర్ణయం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేయాలని సిఫార్సు చేసింది.

- భూసేకరణ విషయంలో స్థానిక సంస్థలను పూర్తి భాగస్వాములను చేయాలి. వాటి పాత్రను తప్పనిసరిగా నిర్దేశించాలి. భూసేకరణ పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలి.
- గ్రామ సభలను కేవలం సంప్రదింపులకే పరిమితం చేయకూడదు. స్థానికంగా చేపట్టబోయే భూసేకరణపై దాని నుంచి ఏకాభిప్రాయం కానీ, మెజారిటీ సభ్యుల అభిప్రాయం కానీ తప్పనిసరిగా సాధించేలా చూడాలి.
- షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూ సేకరణను సాధ్యమైనంత వరకు నివారించాలి. ఒకవేళ ప్రజోపయోగ ప్రాజెక్టులకు అది తప్పనిసరి అయినప్పుడు అక్కడి వారికి అధిక పరిహారం చెల్లించాలి. ప్రస్తుతం ఉంటున్న ప్రాంతంలో ఎలాంటి వాతావరణం ఉందో అలాంటి వాతావరణం ఉన్న ప్రాంతంలోనే వారికి పునరావాసం కల్పించాలి.
- ఇందుకు గ్రామసభ ఆమోదం తప్పనిసరి. తటస్థుల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించాలి. పీసా చట్టాన్ని తప్పనిసరిగా అనుసరించాలి.
- సాగునీటి సౌకర్యం ఉండి, ఏటా బహుళ పంటలను పండించే భూములను సేకరణ నుంచి మినహాయించాలి.
- అటవీ హక్కుల పట్టాదారులకూ పరిహారం చెల్లించాలి.
- ప్రజా ప్రయోజన స్వభావం, ప్రభావానికి లోనయ్యే కుటుంబాల సంఖ్య, భూసేకరణ జరిపితే ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే కుటుంబాలపై చూపే సామాజిక-ఆర్థిక ప్రభావాల గురించి అధ్యయనం చేయాలి. ప్రాజెక్టుకు కనిష్ఠంగా ఎంత భూమి కావాలి? భూ సేకరణకు ఇంకా ప్రత్యామ్నాయ స్థలాలేమైనా ఉన్నాయా? అన్నది కూడా ఒకసారి చూసుకోవాలి.
- అయిదో షెడ్యూల్ ప్రాంతంలో భూసేకరణ చేపట్టి పరిశ్రమలు, గనులు, రోడ్లు ఏర్పాటుచేసినప్పుడు అక్కడి జీవన విధానం,

సామాజిక కట్టుబాట్లు, పర్యావరణ పరిస్థితుల్లో ఏమైనా మార్పులొస్తాయా? అన్నది తప్పనిసరిగా అధ్యయనం చేయాలి.

- సామాజిక ప్రభావ మదింపు కమిటీల్లో పంచాయతీ ప్రెసిడెంట్, ఇతర సభ్యులను చేర్చాలి. గ్రామసభలు వ్యక్తంచేసిన అభిప్రాయం ప్రకారం వీరు వ్యవహరించాలి.
- చేపట్టబోయే ప్రాజెక్టు వల్ల ఏదైనా గ్రామం ప్రభావానికి లోనవుతున్నట్లయితే సదరు గ్రామానికి స్థానికంగా అర్థమయ్యే సరళ భాషలో ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయాలి. గ్రామసభలు నిర్వహించేటప్పుడు ఆ నోటిఫికేషన్లలోని అంశాలను అందరికీ అర్థమయ్యే భాషలో చదివి వినిపించాలి.
- ఆరో షెడ్యూల్ ప్రాంతాల్లో భూసేకరణకుస్థానిక సంస్థలు అనుమతి మంజూరుచేసేంతవరకూ ఎలాంటి నోటిఫికేషన్ జారీచేయకూడదు.
- భూములు కోల్పోయి బాధితులు పరిహారం పొందే సమయంలో అధికారుల అలసత్వానికి బలికాకుండా చూడటానికి ప్రభుత్వం బహుళ సభ్యుల భూ ధర నిర్ణాయక సంఘాన్ని ఏర్పాటుచేయాలి. సేకరించబోయే భూమి ధరను ఆ సంఘం నిర్ణయించాలి.
- బాధిత కుటుంబాలకు మొత్తం పరిహారం చెల్లించేంత వరకూ లేదంటే 90 రోజులు ఏది ముందయితే అంతవరకు స్థానిక సంస్థలు బాధితుల కోసం క్యాంపులు ఏర్పాటుచేసి తాత్కాలిక వసతి కల్పించాలి.
- సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ అనుమతిలేకుండా భూ యాజమాన్య హక్కులు బదలాయించకూడదు. భూమిని అధీనంలోకి తీసుకున్న అయిదేళ్లలో దాని ఉపయోగించనట్లయితే తిరిగి యజమానులు అప్పగించేలా బిల్లులో సవరణలు తీసుకురావాలి. ఒకవేళ డబ్బు చెల్లించి భూమిని తిరిగి తీసుకోవడానికి యజమానులు ముందుకు రాకపోతే దాన్ని ల్యాండ్ బ్యాంక్ కిందకు చేర్చాలి. పరిశ్రమ, మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టడానికి తగిన పోరంబోకు, బంజరు భూములను రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ల్యాండ్ బ్యాంక్‌గా ఏర్పాటుచేయాలి.
- ప్రభుత్వం చెల్లించే పరిహారాన్ని వినియోగధరల సూచితో ముడిపెట్టాలి. దీనివల్ల పరిహారం ఆటోమేటిక్‌గా పెరగడానికి ఉపయోగపడుతుంది. ◆

# వ్యాపారం-నిజాయతీ-ధర్మకర్తృత్వం కలగలిసిన చుక్కపల్లి యువతకు ఆదర్శం: జేపీ



వ్యాపారంలో నిజాయతీతో కష్టపడి సంపాదించిన డబ్బుకు కూడా తాను ధర్మకర్తనని భావించి సమాజహితం కోసం కొంత సంపాదనను వెచ్చించిన చుక్కపల్లి పిచ్చయ్య జీవితం యువ వ్యాపారవేత్తలకు ఆదర్శమని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. గాంధీ చెప్పిన ధర్మకర్తృత్వ సూత్రాన్ని చుక్కపల్లి నూరుశాతం ఆచరించి చూపారని, తన సుఖాన్ని- సమాజహితాన్ని మేళవించి జీవించే అటువంటి వాళ్లు మనకు ఈవేళ పెద్దసంఖ్యలో అవసరమని పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, దాత, ఉదార మానవతావాది, ఉత్తమ పౌరుడు చుక్కపల్లి పిచ్చయ్య మృతి (మే 24న) పట్ల జేపీ ప్రగాఢ సంతాపం తెలిపారు.

వామపక్ష భావజాలం కలిగిన చుక్కపల్లి... బహుళ జాతి సంస్థలకు దీటుగా రాష్ట్రంలో తోలుపరిశ్రమను అభివృద్ధి చేసి మన్నికైన పాదరక్షలకు చిరునామాగా తన పాపులర్ షూమార్ట్ సంస్థను తీర్చిదిద్దారని జేపీ అన్నారు. సమాజంలో మంచి ఆలోచనలను ఆయన పెంచటానికి నిరంతరం కృషి చేశారని, పెళ్ళిళ్లు వంటి సామూహిక సందర్భాలలో కులనిర్మూలన వంటి అంశాలపై చిన్నచిన్న పుస్తకాలను పంచేవారని, లోక్‌సత్తా పట్ల చుక్కపల్లి ప్రత్యేక అభిమానం చూపేవారని జేపీ గుర్తుచేసుకున్నారు.

చుక్కపల్లి పిచ్చయ్య కుటుంబసభ్యులకు, ఆయన సంస్థల సిబ్బందికి, ఆయన రాసి, ముద్రించి, పంచిన అసంఖ్యాక పుస్తకాల చదువరులకు జయప్రకాష్ నారాయణ్ సానుభూతిని తెలిపారు.

# లోక్‌సత్తా, సిపిఎం అభ్యర్థులకే ఓటు వెయ్యండి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాఘవులు

**నీతి నిజాయితీగా ఉండి ప్రజాసేవ చేస్తూ పోటీ చేస్తున్న పార్టీలు సిపిఎం, లోక్‌సత్తా మాత్రమేనని రాఘవులు అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీలుగా దేశంలో నీతి, నిజాయతీ గురించి మాట్లాడే హక్కు వామపక్షాలు, లోక్‌సత్తాకు మాత్రమే ఉన్నాయన్నారు. అందుకే లోక్‌సత్తా పార్టీతో తాము ఎన్నికల సర్దుబాటు చేసుకున్నామన్నారు. లోక్‌సత్తా పోటీ చేస్తున్న ఒంగోలు, పత్తిపాడు, రాయదుర్గం, ఎమ్మిగనూరు, పరకాల నియోజకవర్గాల్లో లోక్‌సత్తా పార్టీకి ఓటు వెయ్యాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు లోక్‌సభ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న చంద్ర రాజగోపాల్ నామినేషన్ సందర్భంగా నెల్లూరు టౌన్‌హాల్లో జరిగిన బహిరంగ సభలో రాఘవులు ప్రసంగించారు.**



ప్రస్తుత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సానుకూల ఫలితాలు రాకపోతే తమకు పదవీ గండం ఉందని ముఖ్యమంత్రికీ, పిసిసి అధ్యక్షుడికీ భయం పట్టుకుంది. అలాగే ఈ ఎన్నికలు కొన్ని రాజకీయ పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ ఎన్నికల్లో సిపిఎం, లోక్‌సత్తా అభ్యర్థులకు ఓట్లేస్తే ప్రజాసమస్యలపై పోరాడే శక్తి వస్తుంది. అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులు అన్నారు. అవినీతి మంత్రులను పక్కన బెట్టుకున్న సిఎంకు నీతి గురించి మాట్లాడే అర్హత లేదనీ విమర్శించారు. ముందు ఆ అవినీతి మంత్రులను డిస్మిస్ చేసిన తర్వాత నీతి గురించి మాట్లాడితే బాగుంటుందన్నారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాంలో 26 జిఓ లిచ్చి పెద్ద కంపెనీలకు భూములు కట్టబెట్టినందుకు ఎనిమిది నుండి మంత్రులు, ఐఎఎస్ అధికారులకు కోర్టు నోటిసులిచ్చిందని గుర్తు చేశారు. బెంగుళూరు సమీపంలోని కృష్ణరాజుపురం వద్ద 4.86 ఎకరాల దళితుల భూములను ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆక్రమించి అనుభవిస్తున్నారన్నారు. దళితుల భూములను ఆయన ఎలా కొనుగోలు చేశారనీ, అసలాయనకు నైతిక విలువ ఉందా అని ప్రశ్నించారు. జగన్ పార్టీ పెట్టింది. ప్రజాసేవ కోసం కాదనీ, ముఖ్యమంత్రి పదవి కోసమని విమర్శించారు. 2004, 2009 ఎన్నికల్లో ఓటమిపాలైన టిడిపిని ఇప్పటికే ప్రజలు మరచిపోయారన్నారు. తెలంగాణలో ఒక్క స్థానంలో టిఆర్ఎస్ గెలిచిన సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ ఇస్తారని ఆ పార్టీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

జలయజ్ఞంలో రూ॥10.000 వేల కోట్ల పనులు జరిగినప్పుడు రూ॥వెయ్యి కోట్లు తిన్నారని తాను చెబితే వై.ఎస్.రాజశేఖరరెడ్డి తనకు నోటిసులు ఇచ్చారన్నారు. ఈరోజు జరిగిన రూ॥58 వేల కోట్ల పనుల్లో దాదాపు రూ॥38 వేల కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులే విమర్శిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

నీతి నిజాయితీగా ఉండి ప్రజాసేవ చేస్తూ పోటీ చేస్తున్న పార్టీలు సిపిఎం, లోక్‌సత్తా మాత్రమేనని రాఘవులు తెలిపారు. దేశంలో నీతి, నిజాయతీ గురించి మాట్లాడే హక్కు వామపక్షాలు, లోక్‌సత్తాకు మాత్రమే ఉన్నాయన్నారు. అందుకే లోక్‌సత్తా ఎన్నికల్లో సర్దుబాటు చేసుకున్నామన్నారు.

సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జక్కా వెంకయ్య నెల్లూరు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి చంద్ర రాజగోపాల్, సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి జాలా అంజయ్య లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు నర్రా శ్రీధర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ◆

# సీబీఐ విచారణ జరిపించాలి

- ల్యాండ్ పూలింగ్ భూములన్నీ స్వాధీనం చేసుకోవాలి
- వుడా భూకుంభకోణంపై... అఖిలపక్ష నాయకుల డిమాండ్

విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా)లో బయటపడిన రూ.540 కోట్ల భూ కుంభకోణంపై కేంద్ర నేర పరిశోధన సంస్థ (సీబీఐ)తో విచారణ జరిపించాల్సిందేనని అఖిలపక్ష నాయకులంతా ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.నారాయణ, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు కె.ఎర్రన్నాయుడు, భాజపా శాసనసభా పక్ష నాయకుడు లక్ష్మీనారాయణ, తెదేపా జిల్లా అధ్యక్షుడు అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, భాజపా నేతలు కె. హరిబాబు ఎం. నాగేంద్ర, పి.వి.ఎన్. మాధవ్, సీపీఐ జిల్లా కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి తదితరులతో కూడిన అఖిలపక్ష బృందం రుషికొండ ప్రాంతంలో వుడా ల్యాండ్ పూలింగ్ పథకం కింద సేకరించిన భూములను పరిశీలించింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కుంభకోణంపై వుడా ఉపాధ్యక్షుడు (వీసీ) కోన శశిధర్ నివేదిక సమర్పించినా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. ఎమ్మార్ స్థాయిలో వుడాలో కుంభకోణం వెలుగుచూసినా నిఘా, అమలు విభాగం ద్వారా విచారణ జరిపిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించి చేతులు దులిపేసుకోవడం దారుణమన్నారు. ఈ వ్యవహారం కొందరు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యుల హస్తం ఉన్నందునే సీఎం సీబీఐ విచారణ జరిపించకుండా అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు.

**అవినీతిపరుల్లో భయం పుట్టించాలి**

దొంగ పత్రాలతో ప్రభుత్వం భూములను కొల్లగొట్టిన అధికారులు, భూ మాఫియాపై తీవ్ర చర్యలు తీసుకోవాలి, అక్రమాలకు పాల్పడిన అధికారులు సిబ్బందిని తక్షణం విధుల నుంచి తొలగించి జైలుకు పంపాలని జయప్రకాష్ నారాయణ్ డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని వారిలో భయం పుట్టించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నేరగాళ్లకు కొమ్ముకాస్తోందని ఎర్రన్నాయుడు ఆరోపించారు. వుడా భూ కుంభకోణం విలువ రూ.540 కోట్లుగా చెబుతున్నప్పటికీ వాస్తవానికి రూ.3,500 కోట్ల నుంచి రూ.4,0000 కోట్ల వరకు ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. నారాయణ పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు, ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సిట్టింగ్ న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# బాధితులకు ఇళ్లు మంజూరు చేయాలి



## విజయనగరం

23న ఆలమండ గ్రామంలో 34 ఇళ్లు దగ్ధమయ్యాయని, వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు పరిహారం చెల్లిస్తామని చెప్పి మూడు నెలలు గడిచినా ఇంతవరకు ఎటువంటి సాయమూ చేయలేదని అన్నారు. అనంతరం కలెక్టర్ వీరబ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. తక్షణమే బాధితులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని అధికారులకు సూచించారు. మూడు నెలల్లో

అగ్నిప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన బాధితులకు కొత్త ఇళ్లు మంజూరు చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేసారు. కలెక్టరేట్ వద్ద బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఇళ్లనిర్మాణం చేసుకోవాలని చెప్పారు. ధర్నాలో మండల పార్టీ నాయకులు నాగరాజు, ప్రతాప్‌వర్మ, రాంబారిక సత్యం, ఐ.అనంతలక్ష్మి, కె. దయానంద్, వెంకటరమణ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# మసకబారిన రాజీవ్ యువకిరణాలు

## యువసత్తా



రాజీవ్ యువకిరణాల పథకం రాష్ట్రంలో మసకబారిందని, ముఖ్యమంత్రి యువత ఉపాధిపై నీళ్లు జల్లారని లోక్‌సత్తా పార్టీ యువసత్తా రాష్ట్ర అధ్యక్షులు పొత్తూరి శివాజీరాజు విమర్శించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన యువసత్తా పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి 2012 ఏప్రిల్ నాటికి రాజీవ్ యువకిరణాల ద్వారా 3 లక్షల యాభైవేల మందికి ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని అన్నారు. రాజీవ్ యువకిరణాల పేరిట శిక్షణ, ప్లేస్‌మెంట్లు పేరిట కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనం ఖర్చు జరిగినా ఫలితం మాత్రం శూన్యమని ఆరోపించారు. రాజీవ్ యువకిరణాలలో జరిగిన అవినీతిని యువసత్తా వెలుగులోకి తీసుకొచ్చిందని, తప్పుల తడకలుగా ప్రభుత్వం ప్రకటించిన వివరాలను లోక్‌సత్తా పార్టీ అధినేత డా॥ జయప్రకాష్ నారాయణ్ గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన శాసనసభ సమావేశాల్లో వివరాలతో సహా సభ ముందు పెట్టారన్నారు. దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం యువతను తప్పు దోవ పట్టించే ప్రయత్నాలు చేయవద్దని ఆయన కోరారు. సమావేశంలో యువసత్తా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పి.వి.రమణ, కె. దయానంద్, యువసత్తా నాయకులు అజిత్, పవన్, తేజ, పి.ఎ. నాయుడులు మాట్లాడారు. యువసత్తా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతి అంతానికి యువత కృషి చేయాలి




**పెదగంట్యాడ :** యువత మేల్కొంటే రాజకీయాలను మార్చవచ్చుని యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు శివాజీరాజు పేర్కొన్నారు. పెదగంట్యాడలో యువసత్తా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అధిక శాతం వున్న యువత ఓట్లతో రాష్ట్ర రాజకీయాలను మార్చి అవినీతి లేని సమాజంగా మార్చవచ్చుని పేర్కొన్నారు. యువత మేల్కొంటే అవినీతిని అంతం చేయవచ్చుని, దీనికి యువత శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గల పలు పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా రాష్ట్రేతరులకు ఉద్యోగవకాశాలు కల్పించడంలో అన్యాయమని, దీనిపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 50 మంది యువతను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి శ్రీనివాస్, జోయ్, రాజశేఖర్‌వర్మ, ప్రసాద్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రాజకీయాలకు వేదిక లోక్‌సత్తా పార్టీ

## రాయదుర్గం

బలమైన ఎజెండా, నిబద్ధత గల నాయకత్వ లోపం వల్ల ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని లోక్‌సత్తా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.బాబు అన్నారు. మండలంలోని ఆయతపల్లి, 74 ఉడేగోళం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ బలమైన ఎజెండా, నిబద్ధతగల నాయకత్వం వల్ల లోక్‌సత్తా పార్టీ వివిధ వర్గాల ప్రజల్లో గుర్తింపును, గౌరవాన్ని సాధించిపెట్టి ఉత్తమ రాజకీయానికి వేదికను అందించిందన్నారు. లోక్‌సత్తా పార్టీ అలుపెరగకుండా చేస్తున్న ప్రయత్నాల వల్ల బలమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల లోక్‌పాల్ వ్యవస్థ ఏర్పాటుకు ఏకాభిప్రాయంతో కృషి జరుగుతుండడమే ఇందుకు తాజా ఉదాహరణన్నారు. రైతుల తరుపున లోక్‌సత్తాపార్టీ చేసిన పోరాటం వల్ల బియ్యం ఎగుమతులపై కేంద్రప్రభుత్వం నిషేధం సడలించిందన్నారు. ఎగుమతులకు కేంద్రం అనుమతించడం వల్ల మిల్లర్లు కాస్త మెరుగైన ధరను రైతులకివ్వడంతో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ సంవత్సరం సుమారు రూ॥3వేల కోట్లు మేరలాభం రైతులకు చేకూరిందన్నారు. ఇలాంటి ప్రజాదరణ పొందిన పార్టీ అభ్యర్థి బి.బాబును ప్రజలు ఆశీర్వదించి ఎన్నికలలో అత్యధిక మెజార్జీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, ఎస్.కె.అబ్దుల్లా రియాజ్, రాజు, లోకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 'ఉచిత హామీలు నమ్మి మోసపోవద్దు'

ప్రస్తుత ఎన్నికల్లో రాజకీయ నాయకుల ఇచ్చే ఉచిత హామీలకు మోసపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే నాయకున్ని ఎన్నుకోవాలని లోక్‌సత్తా అభ్యర్థి వెంకటరమణ (బాబు) ఓటర్లకు తెలిపారు. పట్టణంలోని కోతిగుట్ట, జేఆర్ఎస్ కాలనీ, బైపాస్‌రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్వచ్ఛమైన అవినీతి రహిత పాలన కోసం లోక్‌సత్తా పార్టీని బలపరచాలన్నారు. రాజకీయ పార్టీలు స్వప్రయోజనాల కోసం రాజ్యాంగాన్నే భ్రష్టుపట్టిస్తున్నాయని, ఇది రాజ్యాంగస్ఫూర్తికి ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. మునిసిపల్, పంచాయితీ ఎన్నికలను అధికార పార్టీ ఎదుర్కోనలేక ప్రత్యేక పాలనతో కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేసిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పుల్లయ్య, శ్రీరాములు, లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎస్కే అబ్దుల్లా, యం. రియాజ్, శ్రీరాములు, శేషయ్య, కుమార్, రియాజ్ వన్నూరప్ప పాల్గొన్నారు.

### స్వార్థపరుల వల్లే ఉప ఎన్నికలు

**రాయదుర్గం టౌన్ :** కొందరు రాజకీయ స్వార్థపరుల కారణంగా ప్రస్తుతం ఉప ఎన్నికలు జరుగబోతున్నాయని లోక్‌సత్తా పార్టీ రాయదుర్గం ఎన్నికల ఇన్‌చార్జి ఈద చెన్నయ్య అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ళ పాటు పాలించమని ప్రజలు కాపు రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యే పదవిలో కూర్చోబెడితే... ఆయన ప్రజాతీర్పును అవమానపరిచారని అన్నారు. అవినీతి రహిత సమాజ స్థాపన కోసం లోక్‌సత్తా పార్టీ అభ్యర్థి బాబును గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ కార్యదర్శి వన్నూరప్ప, కోశాధికారి ఇస్మాయిల్ నాయకుడు కొండయ్య, అబ్దుల్లా జిల్లా మహిళాసత్తా అధ్యక్షురాలు సరస్వతమ్మ, పార్టీ అభ్యర్థి బాబు తదితరులు పాల్గొన్నారు.

### దోపిడీ పార్టీలకు బుద్ధి చెప్పండి

**రాయదుర్గం:** దోచుకునేందుకు వచ్చిన మూడు పార్టీల అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్పాలనీ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర జనరల్ కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శి పి.భాస్కరరావు, యువసత్తా ఉపాధ్యక్షుడు వేలూరు అశోక్‌లు కోరారు. వారు పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములకు సంబంధం లేకుండా నిరంతరం ప్రజా సేవకు అందుబాటులో వుంటే లోక్‌సత్తా పార్టీ అభ్యర్థి బాబును గెలిపించాలనీ కోరారు. రైతులకు లాభసాటి ధర నిర్ణయించలేని కేంద్రప్రభుత్వం చేతగానిదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.






ఒంగోలు ఎన్నికల ప్రచారంలో డా॥ జేపీ






పరకాల ఎన్నికల ప్రచారంలో డా॥ జేపీ

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12



లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. నారాయణ, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు కె. ఎర్రన్నాయుడు, భాజపా శాసనసభా పక్ష నాయకుడు లక్ష్మీనారాయణ తదితరుల ఆధ్వర్యంలోని అఖిలపక్ష బృందం రుషికొండ ప్రాంతంలో వుడా ల్యాండ్ పూలింగ్‌పథకం కింద సేకరించిన భూములను పరిశీలిస్తున్న దృశ్యమిది

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad